# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]


Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]



**MARCH 1993**


**Address Correction Requested**

# తెలుగు జ్యోతి

**************************

సంపుటి:10 మార్చి 1993 సంచిక: 3

**************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
P: (201) 423-4444
F: (201) 423-4459

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 985-0577

*Membership Services*
Lakshmi Karra
(908) 906-8950

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mangala Gouri Manikonda
(609) 275-7045

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


## ఉగాది పచ్చడి

చిత్రకారిణి:
పి. వసుంధరాదేవి
విజయవాడ, ఆం.ప్ర.

## మామాట

మార్చి 24న ఉగాదిపండుగ. శ్రీముఖనామ సంవత్సరం వస్తుంది. ఆంధ్రదేశంలో ఆనాడు కవితాగోష్ఠులు జరుగుతాయి. ఈనెల మన సంచికలోకూడా చాలామంది ఉగాదిపై కవితలు ప్రచురించాం. ఎన్నో ఉగాదులు వస్తూంటాయి. పోతూంటాయి. అయితే ఆరోజున గతసంవత్సరంలోని ఎత్తుపల్లాలను గుర్తుకుతెచ్చుకుని వచ్చే సంవత్సరంలో సుఖంగా ఉండడానికి అవసరమైన ప్రణాళికలను వేసుకోవడం కద్దు. రానురానూ ప్రతిదేశంలోనూ ఏవేవో రకరకాలయిన, ఎన్నడూ కనీ వినీ ఎరుగని రాద్ధాంతాలు, అల్లకల్లోలాలు జరుగుతున్నాయి. మనిషిలో ఎదుటివాడికంటే తను గొప్పవాడు కావాలనే తహతహ, స్వార్థం పెరుగుతున్నాయి. ఆ సాధనకోసం ప్రక్కదారులు, పెడదారులు త్రొక్కుతున్నారు. శరీరానికి రుగ్మత సంభవిస్తే మందులతో తగ్గించవచ్చునుకానీ, మనోదౌర్బల్యానికి మందులేదు. దైవికంగానే దీన్ని అదుపులో తెచ్చుకోగలగాలి.

ఏప్రిల్ 17న న్యూజెర్సీలో రానున్న తానా,ప్రపంచసభలకు సంబంధించిన కార్యక్రమము (వివరాలు 19వ పేజీలో) జరుగుతున్నది. 21 పేజీలో సభల రిజిస్ట్రేషన్ ఫారం కూడా ఉంది. సభలకు అధికసంఖ్యలో పాల్గొనగలరని ఆశిస్తున్నాము.

ఫిబ్రవరి 9వ తేదీన మా మామగారు శ్రీ ఎన్.సి. శేషాద్రిగారు అకస్మాత్తుగా పరమపదించారు. ఆయన 1955–1962 లలో అనంతపురం జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గంనుండి శాసనసభ్యులు. స్వాతంత్ర్యసమరయోధులు. అంతేకాక పెక్కు సాంస్కృతిక సారస్వతకార్యక్రమాలను నిర్వహించారు. పౌరాణిక నాటకాలలో కూడా పాల్గొనేవారు. ఆయన దామోదరం సంజీవయ్య, పి.వి. నరసింహారావు, బెజవాడ గోపాలరెడ్డిగారలకు సన్నిహితులు. ఆయన మరణం వారి కుటుంబసభ్యులకే కాక అనుయాయులకు కూడా తీరనిలోటని రాయదుర్గంలో ఏర్పరచిన సంతాపసభలో పలువురు అన్నారు.

మన తె.క.స ఉగాది కార్యక్రమవివరాలు 7వ పేజీలో చూడండి... కి.ర.

## విషయ సూచిక


1. మామాట ........ 2
2. అదృష్టజాతకురాలు....ఏడిద ప్రసన్నలక్ష్మి ........ 3
3. ఉత్తరాలు ........ 4
4. From the President ........ 5
5. ఉగాది కార్యక్రమం ........ 7
6. ఉగాది,యుగాది...వేమూరి వేంకటేశ్వరరావు ........ 9
7. 20 qns. of the month....LSR ........ 11
8. శ్రీముఖ...పద్యకవిత....వేమూరి వేంకట రామనాథము ........ 13
9. తెలుగు సంవత్సరం...గేయం...అధికార్ల రామలింగస్వామి ........ 13
10. చిన్నక్కతో కాస్సేపు...ఇంటర్వ్యూ..అరుణా మోహనరెడ్డి .. 14,15
11. ఉగాదికి స్వాగతం...గేయం...అనసూయారెడ్డి ........ 15
12. ప్రాచీనకవితావైభవం...ముదిగొండ శివప్రసాద్ ........ 15
13. హైదరాబాదు లేఖ......ముదిగొండ శివప్రసాద్ ........ 17
14. TANA/WTC Promotional Dinner & Dance ........ 19
15. World Telugu Convention 1993 Information .. 20,21
16. తె.క.స. కథలపోటీ వివరాలు ........ 23
17. ఉగాది....పాట...దూసి ధర్మారావు ........ 23
18. కొండలస్వామీ...పాట...నాగలక్ష్మి కొంకపాక ........ 23
19. సమాధి.....కథ....శేషు అప్పారావు ........ 32,33
20. Question of the Month...K.V.Rao ........ 24
21. అమెరికాలో మన దేవాలయాలు...వ్యాసం....శ్రీనివాస్ ........ 25
22. కారణపురుషుడు అన్నమయ్య(వ్యాసం)..వసుంధరా శ్రీనివాస్26,27
23. నిశ్శబ్దగాంధర్వం...కథ..ముదిగొండ శివప్రసాద్....28,29,30,31
24. ఓం...పాట....మంత్రవాది శ్రీరామమూర్తి ........ 31
25. Application Form ........ 32
26. Why are women different?...Essay....V. Vemuri.... 33
27. ఎర...కథ...ఎన్.కె. నాగేశ్వరరావు ........ 35
28. Matrimonials ........ 36
29. ముత్యం...గేయం...ధనికొండ వెంకటేశ్వరి ........ 36
30. శ్రీముఖ సుందరి...గేయం....కే. సరోజ ........ 36
31. Answers to 20 Questions ........ 37



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.

: ఎస్. ప్రసన్నలక్ష్మి ఏడిద

## "అనగా అనగా ఓ అమ్మాయి ఆమెకు - ముప్ఫయియేళ్ళు"



పేరు - నర్మద

అందానికి - అపరంజిబొమ్మ.

ఆమెకు తనవాళ్ళు సంపాదించి పెట్టిన ఆస్తి కుప్పలుగానే వుంది. కాని యేం లాభం? ఆమెకు ఇంకా పెళ్ళవ్వలేదు. వయసు చేసే అల్లరిని భరిస్తూ... మౌనంగా నిట్టూర్చేది. ఆమె చేతి రేఖల్లో అదృష్టరేఖ వుందని జ్యోతిష్కుడు చెప్పినప్పటినుంచీ ఆమెలో కొద్దిగా ఆశ. తన కోరికమేరకు ఆ అదృష్టంకోసం ఎదురుచూస్తూ... తన పెద్దలకు ఇష్టంగా చదువుసాకుతో... కాలాన్ని అతి భారంగా ఈడ్చుకొస్తుంది.

** ** ** ** **

"ఏయ్... నర్మదా" !

బస్టాండ్‌లో ఆమెకు కొంచెం దూరంలో నిలబడ్డ రౌడీమూక గేలి చేసిందామెను.

అసలే భయంతో పుస్తకాలను గుండెలకదుముకుని నిలబడ్డ నర్మద - మరింత భయంతో యింకా ముడుచుకుపోయింది.

"సందెకాడకు మా శ్రీమగాడి దగ్గరకొస్తావా? మా రవిగాడి దగ్గరకొస్తావా? లేక నా దగ్గరకొస్తావా? ఎవరు కావాలో [illegible]గా ఎంచుకో! ఇంకా ఎన్నాళ్ళు మాకీ విరహం" ఆమె చెవులకు తాకేలా... ఆ మూకలో ఒకరు అనేసరికి... అందరూ గొల్లుమన్నారు.

అటువంటి మాటలను వినడం పరువంలోకి అడుగుపెట్టినప్పటినుంచీ అలవాటైపోయింది నర్మదకు. [illegible] నర్మద వాళ్ళ ప్రవర్తనకు అలవాటుపడిపోతున్నా... ఆమెలో ఎక్కడో విషాదం. ఆ విషయమై తల్లి నచ్చచెప్పబోతుంది. కానీ... నర్మద తల్లితో రాజీపడలేక... ఆమె కళ్ళు వర్షించని రోజంటూ లేదు.

** ** ** ** **

"ఐ లవ్ యూ" !

ఎప్పటిలా ఎకిలిపిలుపులు కాక... ఆరాధనతో కూడిన స్వరం వినిపించేసరికి ఆశ్చర్యంగా పక్కకి తిరిగి చూసింది - నర్మద.

ఓ అపరిచిత వ్యక్తి చేతిలో కిట్‌తో ఆమె పక్కకొచ్చి నిలబడి వున్నాడు.

"ఇఫ్ యూ డోంట్ మైండ్ ! నా పేరు శైలేష్. మెడికల్ రిప్రజెంటేటివ్‌గా జాబ్ చేస్తున్నాను. మీ పేరేంటో తెలీదు. గత నాలుగయిదు నెలలుగా ఈ ఊరు క్యాంప్ కొచ్చినప్పుడల్లా ఇదే స్థలంలో మిమ్మల్ని చూడటం జరుగుతుంది. ఎందుకో మిమ్మల్ని చూసిన క్షణమే నాకు నచ్చారు. మీకు అభ్యంతరం లేకపోతే... మీ పెద్దవాళ్ళను కలుసుకుని మిమ్మల్నే పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. మనసులోనే పెంచుకున్న ప్రేమ భావాన్ని బయట పెట్టేశాడు - శైలేష్.

అతని మాటలు - నర్మద మనసులో అమృతసోనలుగా వర్షించాయి. అయినా.... నర్మద 'ఊ' అనలేదు.

ఏది చేసినా ఆలోచించి చేయాలనుకునే మనస్తత్వం ఆమెది. అందుకే... అతని కళ్ళలోకి లిప్తకాలంపాటు చూసి ... మౌనంగా అక్కడనుంచి తొట్రుపాటుతో కదిలివెళ్ళిపోయింది.

ఒక నెల కాలం దొర్లిపోయింది.

నర్మదతో - శైలేష్ మళ్ళీ అదే అభ్యర్థన ! - స్థలం అదే !

ఈసారి నర్మద మనసు కరిగింది. ఆశ చిగురించింది.

ఇంటికొచ్చి తన తల్లితో మాట్లాడురానంటున్న శైలేష్ నోటిని మూసేసింది. "వద్దు... వద్దు. మాది సాంప్రదాయమైన కుటుంబం. ఇటువంటి ప్రేమ వివాహాలు మా ఇంటావంటా లేవు. మనం పెళ్ళిచేసుకుంటున్నామని తెలిస్తే మిమ్మల్ని, నన్నుకూడా మా వాళ్లు బ్రతకనీయరు. అందుకే... వాళ్లకు తెలియకుండా... ఇక్కడ కాకుండా... మీకోసం మరెక్కడకయినా దూరంగా నేను రావడానికి సిద్ధమే." నిశ్చయమైన తన అభిప్రాయాన్ని చెప్పేసింది - నర్మద.

ఆ మాటలంటున్నప్పుడు... నర్మద దేవతలా కనిపించింది - శైలేష్‌కు. తన వూరు తీసుకుపోయి నర్మదను ఆడంబరంగా పెళ్లిచేసుకున్నాడు!

అది వారి శోభనం రాత్రి....

"థాంక్యూ నర్మదా! నా కోరిక మన్నించి నన్ను పెళ్లి చేసుకున్నందుకు ధన్యుణ్ణి. నిజంగా నువ్వు నా జీవితంలోకి ప్రవేశించివుండకపోతే పిచ్చోడినైపోదును -" తన్మయంగా నర్మదను దగ్గరకు తీసుకున్నాడు శైలేష్.

నర్మద తన అదృష్టానికి పొంగిపోతూ... శైలేష్ వైపు చూసి... చిన్నగా నవ్వింది.




ఆ నవ్వుకు ఆమె మనసులోని భావం - నువ్వు నా జీవితంలోకి ప్రవేశించి వుండకపోతే నాకిష్టంలేని ఛాందసమయిన ఆ వేశ్యావృత్తికే నన్నుకూడా బలవంతంగా బలిచేసివుండేది మా అమ్మ. ఏ ధర్మమా అని ఇన్నాళ్ళకయినా అందరిలా కాగలిగిన ఇల్లాలిని ఈ శుభ సమయాన్న నీకా విషయం చెప్పకుండా నాలోనే సమాధి చేసుకుంటున్నాను. కానీ... శైలేష్! ఆ రొంపిలో పుట్టిన నేను ముప్ఫయియేళ్లనుంచి కాపాడుకుంటూ వస్తున్న నా యవ్వనాన్ని మొదటిసారిగా నీకే అర్పిస్తున్నానన్న నిజం చెప్పినా నమ్మే మనస్తత్వంకాదు మీ మగాళ్లది. భార్యాభర్తల మధ్య దాపరికం వుండకూడదని చెబితే... నన్ని సింహాసనంమీదనుంచి గెంటేస్తావ్ ! ఆ ఎంగిలి బ్రతుకులోకే పొమ్మని తరిమేస్తావేమోకూడా అదే భయం. అందుకే.... వెదుక్కుంటూ వచ్చిన ఈ అదృష్టాన్ని కాలదన్నుకోలేక నీకీ విషయం ఎప్పటికీ చెప్పలేనంటూ.... భర్త నుదిటిపై ముద్దుపెట్టుకుని... సారీ శైలేష్ అనుకుంది - నర్మద మనసులోనే మౌనంగా! అతను ఆ చెప్పదనానికి కదిలి ఏమిటి 'నర్మదా' అన్నాడు - "మనం ఏ మద్రాసుకో కలకత్తాకో పోదామండి" అంది. సరే చూద్దాంలే అని ఆమెను పైకి లాక్కున్నాడు శైలేష్. ●



# ఉత్తరాలు

శ్రీ భావరాజుగారూ,

నమస్కారం సార్! నేను ఓ గ్రాడ్యుయేట్ స్టూడెంట్ ని (ఇప్పటికాలం వాడిని). మా University పేరు మీరు వినివుండకపోవచ్చు. అందుకే వ్రాయడంలేదు. ఇంతకీ చెప్పడం మరచాను నాపేరు చంద్రశేఖర్. మీయొక్క తెలుగు జ్యోతి January 1993 సంచికలోని శ్రీనివాస్‌గారి వ్యాసం చదివి NRIలకు మాపట్లగల భావమేమిటో అర్థమయింది. అంతకుముందు మాకు ఎదురైన సంఘటనలకు (ఉదా: Jackson temple, MS) అర్థమూ ఒకేసారి తెలిసివచ్చినది. అయినా ఆశ్చర్యం ఈవ్యాసం చదివిన అందరికీ ఒకేరకమైన అభిప్రాయం రావడం జరిగినది. ఈ విషయం దృష్టిలో ఉంచుకొని మాపట్ల మీకుగల దురభిప్రాయాన్ని కొంతైనా తగ్గించగలమన్న ప్రయత్నంలో ఈ లేఖ.

గ్రాడ్యుయేట్ అసిస్టెంట్ షిప్స్ ఇవి ఓ పెద్దఎర, మోసం. Brochureలో మాకు అర్హత ఉందని చెప్పి ఇక్కడికివచ్చాక మీకివ్వమని బుకాయించే (Interrnationals) professors, chairmen ఈ దేశంలోని చాలాయూనివర్శిటీలలో ఉన్నారు. మరిక లీగల్ గా on campus చేస్తున్నాం. కాని అది కేటాయించడంకూడా ఓ discrimination. అదీ దేశాలవారీగా Americansకి sophisticated jobs ఇవ్వడం సహజమని సరిపుచ్చుకున్నా మరి చైనా ఇండియావారికి మధ్య ఎందుకు తారతమ్యం. అట్టడుగుస్థాయి ఉద్యోగాలకు పరిమితం చేయడం వారి trust. అయినా మేము గర్వంగా feel అవుతాం. ఎందుకో తెలుసా. 21సం.లకు మాకాళ్ళమీద మేము కొంతైనా నిలబడగలుగుతున్నామని. తల్లితండ్రులకు కొంతశ్రమ తగ్గించగలిగామని. ఈ భావంతోనే చేతులు పోయేవిధంగా గిన్నెలుతోమి 4.0 grades సాధిస్తున్నాము. ఇందులో సిగ్గుపడవలసిన విషయంలేదనుకుంటా. ఈ పరిస్థితులలో కూడా మేము Universityలకు నమ్మకంగా వుంటున్నాం. ఉండడం కొంచెం కష్టమే.

NRIల గురించి సదభిప్రాయంకాని దురభిప్రాయంకాని మాకులేవు. మాకు తెలిసిందల్లా వాళ్ళు మేధావులని, మానవతావాదులనీను. కాని మీవ్యాసం కొంత మార్పుతేవడం సహజం. NRI ఇళ్ళకు వెళ్ళకూడదనికాదు. మేమిక్కడికి వచ్చింది చదువుకోవడానికి, మా మీద మీకు నమ్మకంపెంచుకోవడానికి. ఎవరో ఇచ్చిన చిరునామాతో NRI గృహస్థులను వెతుక్కోవడానికి కాదు. ఇక మీ వ్యాసం చదివి ఆత్మగౌరవం ఉన్నవాడెవడూ ఆధైర్యం చేయడు (క్షమించాలి ఇది దాదాపు అందరి అభిప్రాయం). మీరు చెబుతున్న NRI బంధువులు మాలో 60శాతం మందికి లేరు సార్.

మా భారతీయపెద్దలు మగపిల్లలను మాత్రమే విమర్శిస్తారు. మరి మీరు ఆడపిల్లలనుకూడా వదలలేదు. అయినా వాళ్ళు చురుకుగా ఉండడమే మంచిదని నా అభిప్రాయం (విద్యార్థినుల అభిప్రాయం కూడాను). వాళ్ళూ రేయింబవళ్ళు dormitoriesలో ధైర్యంగా గడపాలి మరి. అమెరికన్సుకి మనసంస్కృతి గురించి ఏమని చెబుతాం. విని విసుగెత్తిపోయారు పాపం. ఒకే మూస. అయినా వారికి మీలా మేము కొత్తవారిమికాదుకదా. Indians గురించి మీరు చాలానే తెలిపి ఉంటారు. ఇక మిగిలిన Japan, Iran, Korea వంటి దేశాలవారికి స్నేహితులుగ కొంత చెబుతున్నాం. ఇక NRI పార్టీలు రాష్ట్రాలుగాను, ఆపై జిల్లాలుగాను, జిల్లాలకు ముందు కుల సంఘాలుగ జరుగుతున్నాయి. మరి వాటికి హాజరయి బాధపడడంకన్నా మాబ్రతుకు మేము చూసుకోవడం శ్రేయస్కరం.

NRI పిల్లలంటారు. ఇక్కడ కొద్దిమందికి tuitionలుకూడా చెప్తున్నాం. So వారు మాతో బాగానేవున్నారు. మరి మీరు వాడిన terminology మీ ఊరుకు పరిమితమనుకుంటా. చివరిసారిగా ఓ ప్రయత్నం. India నుంచి ఇప్పుడు వస్తున్న విద్యార్థులు వేరు. Professor తప్పుచెపితే customerగా వేలెత్తిచూపడం మాహక్కు. మేమెవరికీ వినమ్రులం కాము. ఇది ఓ వ్యాపారం మాత్రమే. ఇందులో నమ్మకానికి తావులేదు.

ఇన్ని లోపాలుకనిపించిన మీ ఉత్తరంలో మాపట్ల విమర్శనాత్మకంగా ఉన్ననూ, కొన్ని సలహాలు విలువైనవీనూ, ఆచరించతగ్గదీనూ. మీవంటివారినుంచి ఇంతటి సంకుచిత, ఏకపక్షవ్యాసం ఊహించలేదు. మీకీ అభిప్రాయం కలిగించిన విద్యార్థులశాతం అతితక్కువ (ఉన్నారని వప్పుకుంటాను).

అందుకే చిన్నవాడిని అయినా పెద్దలకు ఓ విన్నపం. ఓ మాంచి Indian student ఇంటికి అతిథిగావెళ్ళండి. లేదా ఇదుగో మా Hattiesburgకి రండి. దోసెనుంచి, మసాలా వడ దాకా నాచేతులతో మీకు పరమాన్నం ఓ తెలుగువాడిగా వండిపెట్టగలను. (క్షమించాలి మీకు మనసంగీకరించి కొంచెము మా స్థాయికి రాగలిగితే).

అన్నట్టు Jackson temple ఉదంతం. సార్ ఒక్కరంటే ఒక్కరు పలుకరించలేదు. 20 నుంచి 80 సం.లదాకా ఆడమగ అందరూ ఉన్నారు. అందరూ తెలుగువారు అని ఆనందం పెల్లుబుకినా పలుకేబంగారమమాయె. వాళ్ళని త్వరగాపంపి అయ్యగారి పనిచూడమని చిన్నపూజారిని పురమాయించిన పెద్దపూజారి పూజించే దేవునిపై జాలివేసి ఆ గుడికెళ్ళడం మానేశాము. ఓ చిన్న పిల్లవాడు మాత్రం బొట్టెందుకుపెట్టావని ఆంగ్లంలో అడగడం హాయిగా అనిపించింది కనీసం వాడేనా పలుకరించాడు.

India లో Education System చాలావరకు మారింది. మీరన్నట్టు నేను పుట్టక మునుపు Recommendationలు చెల్లేవి. ఇప్పుడు Indiaలో Seat రావాలన్నా, ఉద్యోగం రావాలన్నా ఇక్కడలా మాటలుపనిచేయవు. ప్రతి చిన్నదానికీ ఓ Entrance Exam. విపరీతమైన competition. అన్నట్టు Common Admissiion Test, Graduate Aptitude Test. IIT JEE. ఇవన్నీ కూడా ఇక్కడి GRE, AGRE, GMATలకి వందరెట్లు కష్టమైనవీను. కావలిస్తే మీకు ఇంకా వివరాలు వ్రాయాలనుంది. కాని ఇప్పటికే మీ విలువైనకాలం దెబ్బతింటుందున్న నిర్ణయంతో ముగిస్తున్నాను.

ఇక మీ పరువు ప్రతిష్టలగురించి అన్నివిధాలుగా దిగజారుతున్న ఈ దేశంలో ఆలోచించడం అవసరమే. అయినా అవి మావల్ల దిగజారడం అనేది ఓ అపోహ మాత్రమే. ఎందుకంటే మీరు అమెరికన్స్, మేము భారతీయులం. మా దేశం భారతదేశం.

కృతజ్ఞుడను.

ఇట్లు,

రత్నాకరం చంద్రశేఖర్

*Hattiesburg, MS*

(పైనుదహరించిన వ్యాసం వ్రాసినది 'శ్రీనివాస్'గారు. ఈ ఉత్తరం భావరాజుగారికి సంబోధిస్తూవ్రాశారు. ఈ వ్యాసాన్ని యధాతథంగా ప్రచురిస్తున్నాం.... సం॥


## వృద్ధులకు ఆహ్వానం

బాధ్యతలు తీరి, విశ్రాంతి తీసుకోదలచిన వృద్ధులకు, వృద్ధదంపతులకు అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వసతులు, హంగులతో, సకల వైద్యసదుపాయాలతో ఏర్పాటుచేసిన పునర్నవం లో ప్రవేశానికి ఆహ్వానిస్తున్నాం.

| వసతులు | డిపాజిట్టు | నెలసరి |
|---|---|---|
| Dormitory | డా. 500 | డా. 50 |
| Semi-Private | డా. 750 | డా. 75 |
| Single Room | డా.1000 | డా.100 |

వివరములకు:

పునర్నవం, పిన్నమనేని పాలీ క్లినిక్, సిద్ధార్థనగర్, విజయవాడ – 520010, AP, India, Phone: 474150, 470100.

**FROM THE PRESIDENT.....** **March 1993**

**Dear Members/Guests:**

With Mangala Gouri Manikonda and Lakshmi Karra as new trustees, all trustee positions are filled now. I am no Bill Clinton, but at least as happy because we have now four women as trustees. Considering the important role mothers play in bringing up children with proper values to help their future, adequate representation of them on the Board of Trustees is critical for meeting the long-term goals of TFAS organization (it should not be too long before we elect a woman president.)

By the time you receive this issue, we would have celebrated Trimurthy Day on March 6. I will report on this program in the April Telugu Jyothi. We are sorry if we caused any inconvenience by changing the Ugadi program from March 27 to April 3. This change was necessary due to school unavailability on March 27. You will be receiving the flyer with Ugadi program details in the second week of March. We hope to see you there. As attempted at the 1992 Deepavali program, we will encourage our long-term members to try to meet and welcome new members. We know that some new members come to the programs and get lost in the crowd because many long-term members enjoy the evening with their own friends and don't pay attention to anything else (including the program sometimes.) At the Ugadi program, the North Jersey Blood Center will set up a table to take a small blood sample from volunteers for the National Bone Marrow Registry. An increased number of Indian donors in the registry would increase the chances of Indian patients finding a match for a bone marrow donor.

I am pleased to inform that we received some donations earmarked for giving recognition awards to the youth members of TFAS. We have decided to award up to ten $100 US Savings Bonds to the selected youth at the Deepavali function. Please read the instructions in this issue and send the nominations by July 1, 1993. We would appreciate it if some of you can contribute funds to continue the youth recognition program in the future years. Please send me your tax-deductible contribution which will be deposited to a special account to recognize our youth.

I am also pleased to report the progress made by the Community Affairs Committee. After brainstorming a number of community related issues and the approaches to address them, we have decided to concentrate on the following programs:

* advice to new people in the area and new immigrants

* advice to members (youth or adults) looking for jobs

* help to visiting older parents to adjust; provide "elder-link" (youth learning from the visiting parents)

* advice to members with serious illness or death in family in US or outside

We plan to accomplish these programs by identifying Area Volunteers in the metropolitan area (and in other parts if possible). Most volunteers don't need any special knowledge to provide the general advice or help. We are hoping to get some volunteers with professional background (e.g. medical, law, engineering, sociology, psychology) to be able to advise on specific issues mentioned above. The names of the Area Volunteers will not be published. Instead we will publicize the names of a few coordinators as contacts (for help) who, in turn, will suggest the Area Volunteers to help. Please call Gouri, our Chairperson, Community Affairs at 609/ 275-7045 if you can assist as an Area Volunteer. We plan to arrange meetings (quarterly or as needed) for the Area Volunteers to exchange their experiences.

To help visiting parents adjust, we encourage members to invite those you know for coffee or dinner so that they meet each other. Youth can be involved in some meetings to provide the "elder-link" mentioned above.

Another community activity identified was to encourage articles and arrange seminars on issues related to retirement planning to help those getting ready for retirement. Providing health screening for those members and their visiting relatives from India who don't have insurance coverage was also discussed. We need some further thinking to address these activities. Please let us know your thoughts?

**Murty P. Bhavaraju**
**President-TFAS**


ప్రప్రథమంగా ఉత్తర అమెరికా
సాంస్కృతిక ప్రదర్శనల పోటీ
డెలవేర్ వేలీ తెలుగు ఎసోసియేషన్ వారు నాటిక,
జానపద నృత్యము అనే అంశములలో నిర్వహించు
పోటీలలో పాల్గొని జయప్రదం చేయండి.

<u>నాటికలు</u>

కుండేటి కొమ్ము \ న్యూజెర్సీ తెలుగు ఫైనార్ట్స్
వంట మనిషి కావాలి \ డెట్రాయిట్ తెలుగు ఎసోసియేషన్
నథింగ్ బట్ ట్రూత్ \ పిట్స్‌బర్గ్ నవ్యనాటక కళా సమితి
అమెరికా అల్లుడు \ నాగేష్ మొ..వారు, న్యూయార్క్
రెండు రెళ్ళు ఆరు \ డెలవేర్ వేలీ తెలుగు ఎసోసియేషన్

జానపద నృత్యములు

తెలుగు ఎసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ వాషింగ్టన్, పిట్స్‌బర్గ్ నవ్య నాటక కళా సమితి, డెలవేర్ వేలీ తెలుగు ఎసోసియేషన్ చిమ్మిరి భారతి, పార్టీ, మొ..

Date: April 17, 1993
Venue: Plymouth-Whitemarsh High School

అన్ని ప్రదర్శనలూ, సీనరీ సెట్టింగులతోనూ, రంగు స్పాట్‌లైట్లతోనూ ప్రదర్శించ బడును.

వివరములకు
కోటపాటి సాంబశివరావు, ప్రెసిడెంట్ (215) 822 - 9629
ఆనంద్ కూచిభొట్ల, కల్చరల్ కమిటీ చైర్మన్ (215) 622 - 6060




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

---

# Viswam Financial Services

*Thoga Viswam*

| | | |
|---|---|---|
| 826 Inman Avenue<br>Edison, NJ 08820 | (908) 396-4860<br>(908) 530-9312 | 25 Mechanic Street<br>Red Bank, NJ 07701 |

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# తెలుగు కళా సమితి

సగర్వంగా సమర్పించు

శ్రీముఖ ఉగాది సంరంభం

శనివారం, ఏప్రిల్ 3, 1993

మధ్యాహ్నం 4 గంటలకు

ఫ్రాంక్లిన్ హైస్కూల్, న్యూజెర్సీ

—కార్యక్రమం—

4:00 నుండి 8:00 వరకు అంగళ్లు

5:00 ఉగాది విందు

6:30 ఆహ్వానం —శ్రీ మూర్తి భావరాజు

7:00 సాంస్కృతిక కార్యక్రమం

సంధాత —శ్రీమతి కర్రా లక్ష్మి

1. ప్రార్థన—చి. పమిడిముక్కల నిధి
2. తిల్లానా — నృత్యం
   — చిరంజీవులు పమిడిముక్కల గీత, ధామి సబ్రీనా
3. జానపదనృత్యం
   నిర్వహణ:శ్రీమతి దేవులపల్లి సుధ
4. కోలాటం:శ్రీమతులు చెరువు శ్యామల, కొల్లూరి గిరిజ,
   యలమంచి ఇందిర, చౌధరి నిర్మల, పసుపులేటి శశికళ
   అవటపల్లి సీత, తిరుమల దమయంతి, చాగుటూరి సుజాత
5. వీణ:కుమారి లక్ష్మి రావు
6. లలితసంగీతం:శ్రీమతి పిల్లుట్ల శ్రీవల్లి
7. ఏకపాత్రాభినయము: శ్రీకృష్ణరాయబారం:
   — చి. కొచ్చెర్లకోట ప్రశాంత్
8. తె.క.స. యువజన కార్యక్రమం
9. లలితసంగీతం: — శ్రీ విష్ణుభొట్ల లక్ష్మన్న
10. బృందనృత్యం:
    నిర్వహణ:శ్రీమతి దేవులపల్లి సుధ
11. ముఖ్యాతిథి: శ్రీమతి రతన్ ప్రసాద్
    రేడియో చిన్నక్క హైదరాబాదు
12. కుందేటి కొమ్ము — నాటిక
    నటీనటులు—శ్రీయుతులు అప్పాజోస్యుల సత్యనారాయణ
    చిర్రా సురేంద్రనాథరెడ్డి, విష్ణుభొట్ల లక్ష్మన్న,
    మురుకుట్ల రాజగోపాల్, గోళ్ళమూడి జయసూర్య,
    మానికొండ సత్యనారాయణ, రావినూతల రమణారావు
    కే.వి.ఆర్. చారి
    రచన: శ్రీ దివాకర్ బాబు,
    సంగీతం: శ్రీ కే.వి.ఆర్. చారి
    దర్శకత్వం: శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ
13. వందన సమర్పణ

---

ఆహ్వానసమితి:శ్రీయుతులు శ్రీకొండ సత్యం, శ్రీనివాసరావు, కే.వి.రావు
శ్రీమతి చామర్తి కల్పన

కార్యక్రమ రూపకల్పన: శ్రీ కలిదిండి సన్యాసిరాజు

విందు నిర్వహణ: శ్రీమతులు భావరాజు భారతి, కొచ్చెర్లకోట నిర్మల,
ప్రభ రఘునాథ్, మానికొండ మంగళగౌరి

రంగస్థల, శబ్దనిర్వహణ: శ్రీ చలికొండ రామకృష్ణ

# Telugu Fine Arts Society

**proudly presents**

**Srimukha Ugadi Celebrations**

**Saturday, April 3, 1993**
**at 4.00 P.M.**
**Franklin High School, NJ**

## -Program-

**4:00 to 8:00 Stalls**

**5:00 Ugadi Dinner**

**6:30 Welcome & Introductions:** Murty Bhavaraju

**7:00 Cultural Program**

**MC** -Lakshmi Karra

1. **Prayer-** Nidhi Pamidimukkala
2. **Tillana** -Geetha Pamidimukkala, Sabrina Dhami
3. **Folk Dance:**
   **Choreographed by:**Sudha Devulapalli
4. **Kolatam** -Shyamala Cheruvu, Girija Kolluri, Indira Yalamanchi, Nirmala Chowdhury, Sashikala Pasupuleti, Sita Avatapalli, Damayanti Tirumala, Sujata Chaguturi
5. **Veena** -Lakshmi Rao
6. **Light Songs**-Srivalli Pillutla
7. **Mono Action - Srikrishna Rayabaram**
   -Prashant Kocherlakota
8. **Skit** -Youth Committee
9. **Light Songs-** Lakshmanna Vishnubhotla
10. **Group Dance:**
    **Choreographed by:** Sudha Devulapalli
11. **Chief Guest:** Smt. Ratan Prasad
    Radio Chinnakka Hyderabad
12. **Kundeti Kommu - Play**
    **Cast** -Appajosyula Satyanarayana, Surendranatha Reddy Chirra, Lakshmanna Vishnubhotla, Murukutla Rajagopal, Jayasurya Gollamudi, Satyanarayana Manikonda, Ravinoothala Ramana Rao, K.V.R. Chary, **Written by:**Divakar Babu
    **Music:**K.V.R. Chary
    **Directed by:** Appajosyula Satyanarayana
13. **Vote of Thanks**

---

**Reception:**Sathyam Srikonda, Srinivasa Rao, K.V. Rao Kalpana Chamarti

**Program Coordination:**Sanyasiraju Kalidindi

**Dinner Coordination:**Bharati Bhavaraju, Mangala Gouri Manikonda, Nirmala Kocherlakota, Prabha Raghunath

**Auditorium & Sound :**Ramakrishna Chalikonda

# *The Fastest Way For Your Savings To Grow...*

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customber at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

# ఉగాది, యుగాది

- వేమూరి వేంకటేశ్వరరావు

శ్రీముఖ సంవత్సరం మార్చి ఇరవై నాలుగో తేదీతో ఆరంభమవుతోంది. ఇదే మన ఉగాది. "ఆశ్రమం అన్న మాటకి చిన్న పూరిపాక అన్న అర్థం చెప్పుకోవచ్చు, లేదా ఈ ప్రపంచం అంతా అని అర్థం చెప్పుకో వచ్చు," అన్నారు గాంధీ. అలాగే ఉగాది అన్న మాటకి యుగాది, అంటే యుగానికే మొదలు, అన్న అర్థం ఉందని బ్రహ్మశ్రీ కోట సుందరరామశర్మగారు ఒక తడవ శలవిచ్చేరు.

అది సరే. కాని, నాదొక చిన్న సందేహం. సంవత్సరం ఫలానా రోజున మొదలవుతుందని నిర్ణయించడంలో వున్న తర్కం ఏమిటో? మచ్చుకి, రోజు ఎప్పుడు మొదలవుతుంది? అర్థ రాత్రా? ఉదయమా? అలాగే, సంవత్సరాది జనవరి ఒకటవ తారీఖునా, మార్చి 24-నా? తెలుగువాళ్ళకో సంవత్సరాది, తమిళులకొకటి, హిందుస్థానీ వాళ్ళకి మరొకటి, ఇలా మనదేశంలోనే బోలెడు సంవత్సరాది పండుగలున్నాయి. నిజానికి ఏడాది ఎప్పుడు మొదలవుతుందంటారు?

నా రాతని నిగ్రహించి కొంచెం అదుపులో పెట్టకపోతే ఇదేదో చేటభారతంలా అయ్యే ప్రమాదం వుంది కనుక, టూకీగా తేల్చేస్తాను. సంవత్సరానికీ, సూర్యుడికీ ఏదో అవినాభావ సంబంధం వుందని మనందరికీ చూచాయగా తెలుసు. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడని మనమంతా ఒప్పేసుకుందికి జంకం; కాని నిజానికి సూర్యుడు రోజూ తూర్పున ఉదయించడు. డిసెంబరు 21 నాటికి ఆగ్నేయమూలకి జరుగుతాడు. అక్కడనుండి, ఉత్తరముఖంగా ప్రయాణం చేసి, జూన్ 22 నాటికి ఈశాన్యానికి జరిగి, ఉత్తరాయనం పూర్తి చేసి మళ్ళా దక్షిణముఖం పడతాడు. ఈ ముందూ, వెనకా తిరుగుడులో, ఏడాదికి రెండు రోజులే, అంటే మార్చి 21న, సెప్టెంబరు 23న మాత్రం, సూర్యుడు నిజంగా తూర్పున ఉదయిస్తాడు. ఈ మార్చి 21ని వసంతవిషువత్ అనీ, సెప్టెంబరు 23ని శరద్విషువత్ అనీ, డిసెంబరు 21ని దక్షిణాయనాంతం అనీ, జూన్ 22ని ఉత్తరాయనాంతం అనీ పిలుస్తాం. కనీసం సూర్యగమనం దృష్ట్యా, ఈ నాలుగు రోజులకీ ప్రత్యేకత వుంది. వీటిలో ఏదో ఒకరోజుని సంవత్సరాదిగా ఎన్నుకోవటం శాస్త్రరీత్యా సమంజసం, కాని జనవరి 1 మాత్రం, ఈ లెక్కని ఏవిధంగానూ సంవత్సరాది కాజాలదు.

అయితే పైనాలిగింటిలో ఏతేదీ సంవత్సరాదికి బాగుంటుంది? ప్రపంచపు జనాభాలో ఎక్కువమంది ఉత్తరార్ధగోళంలో నివశిస్తున్నారు. వీరందరికీ మార్చి 21 వసంతకాలంలో వస్తుంది. వసంతం అంటే మొక్కలు మొలిచే వేళ, చెట్లు చిగుళ్ళు తొడిగే వేళ, కోయిలమ్మ కూతలు కూసే వేళ, శరద్రాతులనుండి ముసుగుతన్ని నిద్రించిన జీవి చలించి, జ్వలించే వేళ. ఈ రోజుతో పోల్చితే, డిసెంబరు 21 జీవులన్నీ చలితో స్థంభించి, నిద్రించే వేళ. సెప్టెంబరు 23 ఆకులు రాల్చిన ప్రకృతి వానప్రస్థానికి తరలి వెళ్ళే వేళ. కనుక, నా ఓటు మార్చి 21కే వేస్తాను.

మరి మార్చి 24 మాటేమిటి? మార్చి 21కి మార్చి 24కి మధ్యనున్న వ్యత్యాసానికి కారణం మన పంచాగం, ఒక్క సూర్యుడి గమనం మీద మాత్రమే కాకుండా, చంద్రుడి నడకలమీద కూడ ఆధారపడి ఉండడమే.


When you journey home, discover the India you've never seen.
India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.
India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.
Srinagar
Delhi
Agra
Jaipur
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bombay
Bhubaneswar
Puri
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum
india
Experience the adventure
☐ Yes! Please send me information on the India I've never seen before.
Name
Address
City
State
Zip
Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112
Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

## TELUGU JYOTHI'S TWENTY QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi asks twenty interesting questions on a topic and then provides answers elsewhere in the issue. This month, the focus is on the Reptilian Animal Kingdom. This class of vertebrate animals includes snakes, lizards, crocodiles and even the extinct dinosaurs. Reptiles are considered as air-breathing vertebrates with low body temperatures and scaly body coverings.
Here are the questions:

1. What is the world's largest lizard and where is it found?
2. What is its usual diet?
3. How does it capture its prey?
4. What makes it be considered as an "intelligent lizard"?
5. What is unique about its teeth?
6. What are Caecilians?
7. What is the heaviest venomous snake known?
8. What are the smallest reptiles?
9. How do reptiles typically reproduce?
10. What is the largest land turtle?
11. About how many species of reptilia are there today?
12. What is the major reproductive difference between reptiles and amphibians?
13. Do snakes have eyelids?
14. What is peculiar about the eyes of the gecko?
15. Do turtles have teeth?
16. Why are reptiles considered "cold-blooded"?
17. Why is hearing important to crocodiles?
18. How accurate is a snake's ability to detect temperature changes?
19. How do reptiles cool their bodies?
20. In North America, which snake is the quickest to bite a threat or prey?

ANSWERS ON P. 38

FIND OUT SOMETHING YOU'VE NEVER KNOWN ABOUT YOUR MUTUAL FUNDS: HOW THEY'VE DONE FOR YOU.

Our new Mutual Fund Evaluation Service can show you how your mutual funds are *really* doing. Just answer a few questions about your funds, and you'll receive a personalized report revealing your approximate rate of return, including the effect of every transaction. It's something you won't find on most mutual fund statements. Or learn from any other single source.

Our objective month-end data (from CDA Investment Technologies, Inc.) will also show you whether you're exposed to more risk than you'd like—or less than you're willing to take.

The service covers over 2100 funds. And it's free. Call the number below and ask for your personalized evaluation.

CALL (800) 457 - 5646

SHEARSON LEHMAN BROTHERS

You can get there from here.℠

AMERICAN EXPRESS

Evaluations may be prepared only for current shareholders of a registered mutual fund. ©1992 Shearson Lehman Brothers Inc. Member SIPC.

## PREMIUM AUTO INC.

865 Georges Road
North Brunswick, NJ 08902
Phone: (908) 220-0812

Special Sale

Oil Change: $9.99
Brakes: $59.95 for two
Drum or Disc Brakes

**Come in for Other Specials**

**M. Anjaneyulu (Mel)**
**Proprietor**

---

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

---

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

## TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

---

**IBMకంప్యూటర్లో అందమైన తెలుగులిపి సాఫ్ట్‌వేర్**

ఆరు సంవత్సరములు నిర్విరామంగా పరిశోధన సలిపి తెలుగులో, సర్వాంగసుందరంగా, మనోజ్ఞంగా, మనోహరంగా హైదరాబా-దులోని విజన్ లాబ్స్ వారు ఈ సాఫ్ట్‌వేర్‌ను సృష్టించారు. అమెరికాతెలుగువారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అందరికీ అందుబాటులో ఉండేవిధంగా దీన్ని రూపొందించారు. *English and Telugu scripts could be simultaneously composed. Other languages like Tamil, Malayalam, Bengali, Hindi, Marathi, Kannada, Gujarathi are also available. This gives a tremendous opportunity to teach Telugu to your offspring.*

*Two versions :*

**Vision Personal: $149**
**Vision Professional: $499**

శ్రీ కిడాంబి రఘునాథ్, 1 ఉడ్ లేక్ డ్రైవ్, పిస్కాటవే, న్యూ జెర్సీ, 08854 లేక
Phone: (908) 463-0876, Fax: (908) 463-1221

విజన్ లాబ్స్, 2 ఫ్లోర్, 4 మోతీలాల్ నెహ్రూ నగర్, బేగంపేట్ మైన్ రోడ్, హైదరాబాదు – 500 016
Phone: (842) 848084, Fax: (842) 845228
Attn: Vision Labs.

## శ్రీముఖ

ఆదియు నంతములోని వి
నోద విహారమ్ము విశ్వనూపురగతిలో
సాధించు కాలపురుషుని
వే దరహాసాంశరేఖ, శ్రీముఖ, రమ్మీ

హేమంతము చలికి నయో
ధ్యా మాత్సర్యప్రదర్శనార్తికి వగపుల్
పామిన భారతికి నవ
శ్రీ ముఖమున చిమ్ముమమ్మ శ్రీముఖవగుటన్.

అరువది యేండ్ల వ్యవధిగా
అరుదెంతువు తిరిగి తిరిగి యవని కతిథివై
నరుల మనో వాక్కర్మల
స్ఫురియించునొ వింత మారుపుల దుందుడుకుల్?

ఇలలో ప్రసిద్ధ దేశ
మ్ములలో నొకటైన భరతభూమికి నీ లా
క్షలు సోకిన యూసాలున
కలిగింపుము శ్రీముఖ ప్రగర్భిత గతులన్.

రోసము నడుమ వివేక
శ్రీ, సలసల కాగు కారుచేతలను క్షమా
శ్రీ, సోగకన్నుల నాశా
శ్రీ, సొగసుగ నొసగుమమ్మ, శ్రీముఖవుగదా.

ఢిల్లీలోన చిగుర్చిన
పల్లవ వల్లరుల నవ్య వాల్లభ్యమ్ముల్
సల్లీల శుభము శాంతియు
నెల్లర కొనగుర్చు మహదదృష్టము నిమ్మా.

ఈ సంజల తొలి రంజన
ఈ శాకుంత ప్రసన్న శృంగారరుతుల్
భూసాధ్వికి నీవొసగు వి
లాసములో నేడు మాకు లభ్యములయ్యెన్.

ఒక యేటి నీ ప్రభావ
మ్మిక ముందును చరితలో సమీకృతమగులే
ఒకవీసమైన మానవ
వికాసమున క్రొత్త చివురు విరిసిన యెడలన్.

**ఆచార్య వేమూరి వేంకట రామనాధము**
*Piscataway, NJ*




## తెలుగు సంవత్సరం

చిరుచలి, మిగిలిన / చిగురించు చైత్రం
వచ్చింది, వత్సర / ఆరంభమున
సీతారాముల / కళ్యాణముతో
ఉగాదిని, తొలి / పండుగగ జేస్తూ .... /చిరు/

వివశులను జేయు / వైశాఖమాసం
వచ్చినది పలు / శుభకార్యంబులతో
చివరి ఎండల / హాయి జ్యేష్ఠమాసం
వచ్చింది వర్షమును / జపియించుచూ... /చిరు/

ఆషాడస్య ప్రథమ దివసం / కాళిదాసకవి అన్నట్లు
మేఘములతో సాక్షాత్కరించెను / మేఘసందేశం
క్రొత్తదంపతుల పాలిటి / శాపం ఈ ఆషాడం
విరహగీతి కలకు / ప్రోత్సాహంబును, ఇదియే... /చిరు/

వచ్చెను శ్రావణమాసం / శ్రావ్యపు సంగీతధ్వనులతో
చిటపట చినుకుల / సంగీతం
మురళీకృష్ణుని / జ్ఞప్తికి తెచ్చుచూ.... /చిరు/
విఘ్నరాజ సిద్ధివినాయక / మాసం భాద్రపదం
ఏడాదిపనులకు విఘ్నాలు / రాకుండ పూజింతుము.... /చిరు/

అంబకు ప్రీతియగు మాసం / ఆశ్వయుజము
దసరాగా దర్శన / మిచ్చును మనలకు
దుర్గామాతా ! పూజలను చేతుము
ఎంతో వైభవో / పేతంబుగా.... /చిరు/

కైలాసపతికి / కమనీయంబైన
కార్తీకమాసం / వచ్చింది వేడుకగ
నియమాలతో / నిత్యపూజలతో
పావనంబాయెను / శివ కార్తీకం.... /చిరు/

తల్లీదండ్రీ / తనయుల పండుగలు
వరుస నెలలలో / వచ్చుట
అబ్బురంబుగ / నున్ననూ
అదియె ఆనందదా / యకం భక్తులకు.... /చిరు/

చలితో వచ్చెను / ధనుర్మాసం
వైష్ణవ సాంప్రదాయ / విందు గలదు
వేకువ నైవేద్యముల / మార్గశిరము
వైభవమిందు / ఎంతయో గలదు.... /చిరు/

ఏడాదిలో / శూన్యంబు అయినది
పుష్యమాసమె / అని అందురు జనులు
జనులకు శాంతి / విశ్రాంతుల కాలం
పుష్యమాసోద్దేశం / అదియె సత్యం నిత్యం.... /చిరు/

శుభకార్యంబుల / శోభలతో
వచ్చెను మాఘమాసం / మేఘంబును బోలి
చల్లదనమునకును / శివుని రాత్రికిని
ప్రత్యేకత కలిగిన / శివరాత్రి మాసం.... /చిరు/

వత్సరంబును పరి / సమాప్తము జేయుచూ
వగలుపోతూ తెచ్చె / తీపిచేతుల ఉగాది
ఆంధ్రుల పండుగ / ఈ ఉగాదిపండుగ
ఏ దేశమునందు / ఉన్ననూ సరే
తీపిచేదుల / మిశ్రమమే ఉగాది
ఈ పండుగ వచ్చు / ఫాల్గుణమాసాంతమున

— **అధికార్ల రామలింగస్వామి**
*Northwales, PA*



# ‘చిన్నక్క’తో కాసేపు..

"అర్థాన్ని స్ఫుటంగా చెవికెక్కించే
ఉచ్చారణ రీతి -
వాక్యాన్ని మధురంగా మనసుకు పట్టించే
అభివ్యక్తి సరళి
శ్రీమతి రతన్‌ప్రసాద్‌కు పెట్టని సొమ్ములు
ఆకాశవాణి ఆమె గళ గాంభీర్యంతో
సముద్రవాణి అయ్యింది."

డాక్టర్ సి. నారాయణరెడ్డి

ఒకప్పుడు ‘రమణక్క’గా నిన్న మొన్నటి వరకూ ‘చిన్నక్క’గా రేడియోలో ముచ్చట్లు చెబుతూ తాను వారి కుటుంబ సభ్యురాలే అన్న భావన శ్రోతలలో కలగజేసిన శ్రీమతి రతన్ ప్రసాద్ ఆకాశవాణిలో 37 సంవత్సరాల సుదీర్ఘ సేవ చేసి ఇటీవల పదవీ విరమణ చేశారు.

ఆకాశవాణిలో ఆమె ప్రవేశమే విచిత్రం. వీణలోనూ, వయొలిన్‌లోనూ సుశిక్షితురాలైన రతన్ ప్రసాద్ ఈ రెండింటిలోనూ జరిగిన ఆడిషన్ పరీక్షతోపాటు ఎనౌన్సర్ పరీక్షకు కూడా హాజరయ్యారు. ఆమె కంఠంలోని ప్రత్యేకతను గుర్తించిన అధికారులు ఆమెను ఎనౌన్సర్‌గా సెలక్టు చేశారు. తన స్వరంలోని ప్రత్యేకత గురించి వారు చెప్పేవరకూ ఆమెకు తెలియదు. ఎన్నిక చేసిన రోజునే (1955లో) గ్రామసీమలు కార్యక్రమంలో ‘చేనుగట్టు’ అనే నాటకం రేడియోలో ప్రసారానికి అవకాశమిచ్చారు. అప్పట్లో రేడియో కార్యక్రమాలు రికార్డు చేసేవారు కాదు. నాటకాలు, సంగీత కార్యక్రమాలతో సహా అన్నీ “లైవ్” ప్రోగ్రామ్సే! ‘చేనుగట్టు’ గురించి మొట్టమొదటిసారిగా రేడియోలో పాల్గొన్న రతన్ ప్రసాద్ ఇక వెనుదిరిగి చూడలేదు. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో నాటకాలు, రూపకాలు, ఎన్నెన్నో పాత్రలు.

రేడియోకు ఒక ప్రత్యేకమైన ఒరవడి పెట్టిన కళాకారిణి ఆమె. ఏ కార్యక్రమానికి ఎలా ఎనౌన్స్ చేస్తే బాగుంటుందో ఆమెకు చక్కగా తెలుసు! సంగీత సమ్మేళనం జరిగేటపుడు ఎలా ప్రకటించాలో, కవి సమ్మేళనం జరిగేటపుడు ఎలా వ్యాఖ్యానించాలో, వరదలు, తుఫాను సమయంలో మరి ఎలా ప్రజలను హెచ్చరించాలో ఆమె కంఠస్వరానికే తెలుసును. 1970లో గండిపేట పొంగిందన్న పుకారుతో జంటనగరాల ప్రజలు భీతావహులై పరుగులెడుతున్న సమయంలో తన గంభీరమైన కంఠంతో ప్రతి 5 నిమిషాలకూ ప్రకటించి వారి భయాన్ని తొలగించిన రతన్ ప్రసాద్‌ను ఆ సమయంలో తమ డిపార్ట్‌మెంట్ కంట్రోల్ చేయలేని పరిస్థితిని ఆమె అదుపులోకి తేగలిగారని పోలీస్ అధికారులు స్వయంగా రేడియోస్టేషనుకు వచ్చి అభినందించారు.

పేలవమన్నది ఆమె కంఠానికి తెలియదు. చిన్నపిల్లల భాష అయినా, తెలంగాణా మాండలికమైనా, వ్యవసాయ కూలీల భాష అయినా, ఉన్నత విద్యావంతురాలిలా - ఏ విధంగా మాట్లాడినా ఆమె బాణీ ఆమెదే.

ఈ 37 సంవత్సరాలలోనూ ఆమె ఎన్నో కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆమెకు నచ్చినవి, శ్రోతలు మెచ్చినవి, వాటిలో ఆమెకు గుర్తున్నవి...

“స్త్రీల కార్యక్రమం ‘రంగవల్లి’లో ‘అమ్మఒడి’ అనే ధారావాహిక శీర్షిక నిర్వహించాను. రెండు మూడు సంవత్సరాల వయసున్న పిల్లలకోసం వారి (చిన్నపిల్లల) భాషలోనే కథలు చెప్పేదాన్ని. గ్రామసీమలు కార్యక్రమంలో రామాయణం చదివి వినిపించాను. 1962లో చైనాయుద్ధసమయంలో సైనిక సోదరులు వారి భార్యలకు రాసినట్లుగా దేశభక్తిపూరితమైన ‘హంస సందేశం’ అనే ధారావాహిక ఉత్తరాల కార్యక్రమాన్ని నిర్వహించాను. ఆ రోజుల్లో ఆ కార్యక్రమం చైతన్యపూరితంగా, భక్తిపూరితంగా, భావోద్వేగంతో భాసిల్లింది. ‘వన్నెల విసనకర్ర’ శీర్షికలో స్త్రీల వస్త్రధారణ, నగల గురించి వ్యాస పరంపర చేశాను. ‘అక్కయ్య’గారి (న్యాయపతి కామేశ్వరమ్మ) ప్రోత్సాహంతో అనేక కథలు రచించి ప్రసారం చేశాను. చంద్రి, రమణక్క, చిన్నక్క స్టాక్ క్యారెక్టర్స్ నిర్వహించాను. ‘చిన్నక్క’గా 28 సంవత్సరాలపాటు బ్రేక్ లేకుండా స్టాక్ క్యారెక్టర్ చేశాను” అన్నారామె. చిత్రమేమంటే చిన్నక్కగా ఆమె స్క్రిప్టు రాయడంగానీ, చూసి చదవడమంటూగానీ ఉండదు. ఆశువుగా మాట్లాడడం వల్లనే ఆ పాత్రకు సహజత్వం సిద్ధించి ఉంటుంది. ప్రపంచంలోని ప్రసార వ్యవస్థల్లో - బి.బి.సి కానీయండి, వాయిస్ ఆఫ్ అమెరికా కానీయండి - 28 సంవత్సరాలపాటు ఏకధాటిగా ‘చిన్నక్క’లాంటి ఒకే పాత్రను నిర్వహించిన వారు అరుదు!

చిన్నక్కగా ఆకాశవాణి శ్రోతల హృదయాలలో చెరగని ముద్రవేసిన రతన్‌ప్రసాద్, ఆమె సహోద్యోగి బాలయ్య (శ్రీ జీడిగుంట రామచంద్రమూర్తి), ఏకాంబరం (శ్రీవి. సత్యనారాయణ)లతో వనపర్తి, గద్వాల, కొల్లాపూర్, మహబూబ్‌నగర్ ప్రాంతాలలో పర్యటించి ప్రజల ఎదుట చిన్నక్కగా మాట్లాడి తుఫాను బాధితుల సహాయార్థం ధనం సేకరించారు. సినీనటులకే కాదు, రేడియో కళాకారులకు కూడా ప్రజలు నీరాజనం పడతారనడానికి ఈ

సంఘటన ఓ చిన్న ఉదాహరణ మాత్రమే. వనపర్తిలోని పాలిటెక్నిక్ కళాశాల (ఒకనాటి రాజభవనం) వేదికపై నిలుచుండి సభకు తరలివచ్చిన అశేష జనవాహినిని ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు ప్రజలలో పెల్లుబికిన ఆప్యాయత, అనురాగం వర్ణనాతీతం అంటారామె! తుఫాను పీడితులకు సహాయం చేయవలసిందిగా ఆమె ఇచ్చిన పిలుపు అందుకుని జనం కరతాళధ్వనులు చేస్తూ తమకు తోచిన విధంగా సహాయాన్ని, సహకారాన్ని అందించారు.

జగిత్యాలలో వేదపఠనంతో ఏనుగు అంబారీ మీద ఊరేగింపు జరిపి, ఆమెకు ప్రజలు సన్మానం చేశారు. ఆకాశవాణిలో పనిచేసే ఒక కళాకారిణికి ఇలాంటి సన్మానం జరగడం అపూర్వమైన విషయం. "ఆ సన్మానం నాకు జరిగినది కాదు, ఆకాశవాణికి జరిగిన సన్మానం" అంటారామె ఎంతో వినయంగా.

వృత్తిలో తన తొలి రోజులను తలచుకుంటూ "అప్పట్లో హేమాహేమీలైన విద్వాంసులతో, కళాకారులతో ఆకాశవాణి కేంద్రం అభినవ భువన విజయంలా విరాజిల్లుతూ ఉండేది. బుచ్చిబాబు, భాస్కరభట్ల కృష్ణారావు, దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి, దాశరథి, సహజానంద, రావూరి భరద్వాజ, మంచాల జగన్నాథరావు, వాడ్రేవు పురుషోత్తం, మునిమాణిక్యం, స్థానం నరసింహరావు, పాలగుమ్మి, కేశవపంతుల నరసింహశాస్త్రి, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, నాయని సుబ్బారావు వంటి గొప్ప వ్యక్తులతో కలసి పనిచేసే మహద్భాగ్యం నాకు కలిగింది. అధికారుల అభిమానాన్ని, విద్వాంసుల ఆదరాన్ని, శ్రోతల ప్రశంసలను అందుకోగలిగాను. ఇంతకన్న ఆనందమేముంది" అన్న రతన్ ప్రసాద్ నేత్రాలలో అనంతమైన తృప్తి కనిపించింది.

"ఎనౌన్సర్ ఉద్యోగం కత్తిమీద సాములాంటిది. అయితే వీరికి బాహ్య శత్రువులు ఎవరూ ఉండరు. అంతః శత్రువులైన కళ్ళు, నాలుక, చెయ్యి తప్ప. అవి ఎలాగంటారా... స్క్రిప్టులోని అక్షరాలు అప్పుడప్పుడు కంటిని తప్పుదారి పట్టిస్తాయి. కళ్ళు తప్పుదారి పట్టడంతో నాలుక తప్పు చదువుతుంది. ఇక చెయ్యి విషయానికి వస్తే ఎనౌన్సర్ మిషన్లతో వేగంగా పనిచెయ్యాల్సి ఉంటుంది. ఏ మాత్రం పొరపాటు జరిగినా కార్యక్రమ రూపురేఖలే మారి శ్రోతల దగ్గరి నుంచి 'దీవెనలే'కాక పై అధికారులతో చీవాట్లూ తినాల్సి వస్తుంది." అన్నారామె.

రతన్ ప్రసాద్ ఎన్నో రేడియో నాటకాలలో నటించారు. రంగస్థల కార్యక్రమాలలో పాల్గొన్నారు. అయితే ఈ రంగస్థల కార్యక్రమాలు ఆకాశవాణివారు నిర్వహించే వాటికి మాత్రమే పరిమితం. సెంట్రల్ వెల్ఫేర్ కమిటీవారు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు నిర్వహించే నాటిక పోటీలలో నటించి ఉత్తమ నటీమణి బహుమతి గెల్చుకున్నారు. 'ప్రగతి', 'దంత వేదాంతం', 'ఈ సమాజం ఎప్పటికీ మారదు', మొదలైన ఆకాశవాణి వారు నిర్వహించిన రంగస్థల నాటకాల్లో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

ఒక్క తన ఉద్యోగమూ, నాటకాలే కాకుండా సాహిత్యమంటే కూడా ఆమెకు మక్కువ ఎక్కువ. ఆమె రచించిన 'ఆవలి తీరానికి' అనే నవలకు నవ్యసాహితీ సమితి వారి బహుమతి లభించింది. 'స్వాతి' మాసపత్రిక వారు నిర్వహించిన నవలల పోటీలలో 'ఎప్పటికీ ఏమీకాను', 'తెర తొలగింది' నవలలకు బహుమతులు లభించాయి. సహజత్వానికి దగ్గరగా ఉండే వీరి రచనలు వివిధ తెలుగు పత్రికలలో ప్రచురించబడ్డాయి. "నా రచనలలో ఏమీ గొప్పతనంలేదు. కానీ చెప్పే తీరునుబట్టి పాఠకులు ఆదరించేవారు" అన్నారామె అతిసామాన్యంగా.

రతన్ ప్రసాద్‌గారి భర్త శ్రీప్రసాద్ రైల్వేలో అధికారిగా పనిచేసి రిటైరయ్యారు. ఆయన ఆమెకు అనుకూలుడైన భర్త, చక్కటి స్నేహితుడు. వీరి కుమార్తె అమెరికాలో ఉన్నారు. భర్త, కుమారుడు, కోడలు, మనుమడితో హాయిగా కాలక్షేపం చేస్తూ "మాది ఓ చిన్న స్వీట్‌హోమ్" అన్నారు చిన్నక్క.

"ఇంతకాలమూ ఎంతో బిజీగా ఉన్న మీరు ఇపుడు ఈ ఖాళీ సమయాన్ని ఎలా వినియోగించుకుందామనుకుంటున్నారు" అని అడిగితే ఆమె అన్నారు కదా- "రచనలు చేయడానికి వయసుతో నిమిత్తం లేదు. ఇపుడు లభించిన ఖాళీ సమయంలో కథలు, నవలలు రాయాలన్నదే నా కోరిక."

\- అరుణా మోహనరెడ్డి

## ఉగాదికి స్వాగతం

ఓ ఉగాదీ! ఓ వసంతమా! నీకిదే మా కెనడాదేశపు
బాలల స్వాగతం! సుస్వాగతం!
నీవు మాకు మార్చి బ్రేకునీ, మధుమాసపు వనలక్ష్మివి!
కెనడాదేశపు పిల్లలం ఎంతో అదృష్టవంతులం
నాలుగు ఋతువుల అందాన్నంతా ఆస్వాదిస్తాం,
ఆనందిస్తాం.

కానీ! ఓ ఆమనీ నీవిచ్చే అందం, ఆనందం ఓ ప్రత్యేకం
ఇక ఇన్ని నెలలు ఆ గడగడ వణికే చలిలోనే
స్నోమీద టొబాగన్‌లతో జరజర జారేశాం
స్నోమేన్‌లను చకచక చేసేశాం
స్నోబాల్స్‌ను రివ్వురివ్వున విసిరేశాం
స్కేట్లతో గిరగిర తిరిగేశాం
స్కీలతో ధమధమ దూకేశాం

ఇక చలికాలపు ఆటలు చాలాకాలం ఆడిఆడి అలసివున్నాం
కనుక ఓ శ్రీముఖమా! నీవు మాకు ఆనందాన్ని తెస్తావని
మా అల్లరిపాటలే నీకు కోయిలమ్మల కుహూకుహూలుగ
మా కిలకిల నవ్వుల్నే నీకు వేపపూవులుగా
అర్పిస్తూ నిన్ను ఆహ్వానిస్తున్నాం.
ఇక నీవురాగానే నీ పచ్చటి ఒడిలో పడుకుని
ఊసులాడుతాం
గడ్డిపూలతో కబుర్లాడుతాం
పురుగూపుట్రలతో నేస్తం చేస్తాం.

ఇంకా స్కిప్పింగ్‌రాడ్‌లతో దూకేస్తాం
రివ్వురివ్వున బైక్‌లు తొక్కేస్తాం
చకచక బాస్కెట్‌బాల్స్‌ను ఆడేస్తాం
స్ట్రీట్ హాకీలతో స్ట్రీట్లల్లో కార్లను ఆపేస్తాం

కనుక ఓ ఉగాదీ! ఓ వసంతలక్ష్మీ!
నీకు మా బాలలందరం స్వాగతగీతి పాడుతూ
నీకిదే మా అంజలి ఘటిస్తున్నాం

\- అనసూయా రెడ్డి
*Mississauga, Ont, Canada*

ప్రాచీనకవితా వైభవం — గాథాసప్తశతి

## సాగని లేఖ

"వణికే వ్రేళ్ళు చెమరుస్తూ
వశం తప్పటంతో
శ్రీకారాన్ని మించి ముందుకు
సాగలేదు నా ప్రేమలేఖ"

గాథాసప్తశతి: 3-44 ప్రాకృతకవి: అంధుడు
తెలుగు అనువాదం: ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్

ఆమె ప్రేమలేఖ వ్రాద్దామని కలం పట్టింది. శ్రీకారాన్ని చుట్టి ప్రియుని పేరు వ్రాయబోయింది. అతడు గుర్తుకురాగానే ఆమె చేతులూ పెదవులూ వణికాయి. ఇంక కలం ముందుకు సాగలేదు — ఇక లేఖ ఎట్లా పూర్తవుతుంది??

## Independent Travel Services

Prabha Maruvada

1111 Independence Court
West Lawn, PA 19609
(215) 670-2668
Fax No: (215) 670-9115

## BURGDORFF
REALTORS

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

## Rajeshwer Rao Kokkirala D.D.S.,

Cosmetic & General Dentistry

1418 Wythe Place
Bronx, NY 10452

(Near Grand Conc. & 171th Street)

**Tel: (212) 681-8901**
**Tel: Eve: (914) 268-4920**

## రచనకు మీ చందా పంపించారా?




వివరాలకు:
మురళి చందూరి
3950 N. Padua Ave.
Claremont, CA 91711
(909) 625-5810

విడిప్రతి: 5 డాలర్లు సం॥ చందా: 50 డాలర్లు

More people count on
Metropolitan in more ways,

Life* - Health*- Disability* - IRA's
Home - Auto - Umbrella - Annuities
Retirement & Tax deferred Investments
Mortgage protection - Education
Survivorship (Estate tax saver)
*** Group plans also available**

For professional and dependable services
call today

## Chetan Wattamwar
Off: (516) 775-8444 ext 33
(718) 347-0110 ext 33
Beeper: (718) 670-9273

GET MET. IT PAYS.

Metropolitan Life Insurance Co. New York, NY
Metropolitan property & Casuality Co., Warwick, RI.

# హైదరాబాదు లేఖ – మార్చి 1993

తెలుగుజ్యోతి పాఠకులకు ముందుగా శ్రీముఖ ఉగాది శుభాకాంక్షలు. మామిడిచెట్లు ' చిలక' పట్టుచీరె కట్టుకొని కులుకుతున్నాయి. వేపపచ్చళ్ళు, కావ్యగానాలు రాష్ట్రమంతా జరుగుతున్నాయి.

దేశంలో రాజకీయ అస్థిరత్వం ఎక్కువైంది. పి.వి.ని పదవిలోనుంది దింపడానికి కాంగ్రెసులోని అర్జునసింగ్, శరద్ పవార్‌లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో నక్సలైట్ల అల్లర్లు ఎక్కువైనాయి. డి.ఐ.జి. కె.ఎస్ వ్యాస్‌ను పోలీసుకంట్రోల్ రూంవద్దనే హైదరాబాదులో కాల్చిచంపారు. రాష్ట్రపతి ఆంధ్రప్రదేశ్ పర్యటన రద్దుచేసుకున్నారు. నగర కార్పొరేటర్ నందరాజ్‌గౌడ్‌ను పట్టపగలు హత్యచేశారు. దేశవ్యాప్తంగా గవర్నర్లు రాజీనామాలు సమర్పించటం మొదలైంది. తానా నాయకులు శ్రీయుతులు నల్లమోతు సత్యనారాయణ, గడ్డం దశరథరామారెడ్డి, దుక్కిపాటి స్వామి, మేకా వెంకటనారాయణ, పోలవరపు గోపాలకృష్ణ మరియు శ్రీమతి ఎర్రమిల్లి పద్మావతి గారలు రాష్ట్రమంతా పర్యటించి జూలై సభలకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాదు ప్రెస్ క్లబ్‌లో జరిగిన సభలో వారు తానా ఆదర్శాలు, కార్యకలాపాలు వివరించారు. త్యాగరాజగానసభలో జరిగిన సభలో మరొక సాంస్కృతిక కార్యక్రమంలో శ్రీ రెడ్డిగారు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. అయ్యదేవర పురుషోత్తమరావు శ్రీకృష్ణునిగాను, శ్రీమతి ఇందిర సత్యభామగాను ' తులాభారం' పౌరాణిక నాటకం రసవంతంగా ప్రదర్శించారు. శ్రీమతి రత్నపాప అమెరికానుండి వచ్చి హైదరాబాదులో నృత్యప్రదర్శనలు ఇచ్చి రసజ్ఞులను ఆనందింపజేసింది. 'తెలుగుజ్యోతి' పత్రికలో 'హైదరాబాదులేఖ' చదువుతున్నట్లు శ్రీ తూములూరి శాస్త్రిగారు సిడ్నీ (ఆస్ట్రేలియా)నుండి ప్రశంసిస్తూ నాకు జాబు వ్రాశారు. ఇలా మరికొందరు సాన్‌ఫ్రాన్సిస్కో, కొలంబియాలనుండికూడా సమాచారం పంపారు. వారందరికీ పర్సనల్‌గా లేఖలు వ్రాశాను. శ్రీమతి శేషు అప్పారావుగారు టొరాంటో (కెనడా)నుండి తమ 'తెలుగుస్పందన' ప్రత్యేకసంచిక నాకు పంపారు. రచనలు తెలుగుదనం గుభాళిస్తూ చాలా బాగున్నాయి. మాలతీచందూర్ ఈ సంవత్సరం కేంద్రసాహిత్యఅకాడెమీ అవార్డు అందుకున్నారు. ప్రముఖ చిత్రకారుడు వడ్డాది పాపయ్య (వ.పా.) కన్నుమూశారు. బస్‌చార్జీలు, విద్యుత్ చార్జీలు మళ్ళీ పెంచారు. బొంబాయినగరంలో కనీవినీ ఎరుగని అల్లకల్లోలాలు జరిగాయి. వందలాది అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. హైదరాబాదులో నలభైరోజులు పారిశ్రామిక ప్రదర్శన చాలా వైభవంగా జరిగింది. కోటిమందికి పైగానే ప్రేక్షకులు దర్శించారు. అందులో 'ప్రపంచ తెలుగు మహాసభలు జూలై 1993, న్యూయార్క్' స్టాల్‌ను తానావారు ఏర్పాటుచేశారు.

రాష్ట్రమంతా సారావ్యతిరేకోద్యమం చాలా పెద్ద ఎత్తున నడుస్తున్నాయి. స్వాతంత్ర్యద్యమంనాటి దృశ్యాలు కన్పడుతున్నాయి. అక్కిరాజు రమాపతిరావుగారి ' ప్రతిభామూర్తులు' మద్దాళి సుబ్బారావుగారి 'రమణమహర్షితో సంభాషణలు', చిల్లర భవానీదేవిగారి 'గవేషణ' వంటి గ్రంథాలు హైదరాబాదులోని ఆయా సభలలో ఆవిష్కరింపబడ్డాయి.

తిరుపతి లడ్డుధర రూపాయ తగ్గించారు. ఐతే కల్యాణాల టిక్కెట్లు బ్లాకులో అమ్మడం నేను చూశాను. (ఐదువందలరూపాయల టిక్కెట్టు వెయ్యిరూపాయలకు అమ్ముతున్నారు.) 'ఆటా' అధ్యక్షులు కాశీనాథుని ప్రసాద్‌గారు హైదరాబాదులో ముఖ్యమంత్రివంటి ప్రముఖులను ఎందరినో కలిశారు. అమెరికన్ విశ్వవిద్యాలయాలలో 'తెలుగుపీఠాలు' నెలకొల్పే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఇండియాకు చైనా సాంస్కృతిక వాణిజ్యబృందాలు, మేజర్(బ్రిటన్), ఎల్సిన్ (రష్యా) వంటి ప్రముఖులు ఎందరో వచ్చారు కానీ అయోధ్య గొడవలవల్ల వీరి పర్యటనలకు రావలసినంత ప్రాధాన్యం రాలేదు. మధురలో శ్రీకృష్ణుడు జన్మించినచోట ఒక మసీదువుంది. కాశీలో విశ్వనాథుని దేవాలయంవద్ద ఒక మసీదు (బహుశా ఔరంగాజేబు) నిర్మించారు. వానినికూడా తొలగించాలని దేశంలోని హిందూ మఠాధిపతులు కోరుతున్నారు. కాశ్మీరులో అల్లర్లు ఎక్కువైనాయి. 'వందేమాతరం' పాడకూడదని ముస్లిములు కోరుతున్నారు. కాశ్మీరు సమస్యపై మణిరత్నం నిర్మించిన 'రోజా' అనే సినిమా ఇటీవల విపరీతంగా జనాన్ని ఆకర్షించింది. శ్రీమతి శోభారాజు 'అన్నమయ్య'పై ఒక చిన్నచిత్రం నిర్మించి టి.వి.లో ప్రదర్శించారు. ప్రముఖనిర్మాత శ్రీ డి. రామానాయుడు భయంకరమైన ఒక విమానప్రమాదంనుండి త్రుటిలో తప్పుకొని సజీవులుగా ఉన్నారు. ఇటీవల దేశంలో తరచు రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. కోర్టుకేసుల మూలంగా ఈ సంవత్సరం పద్మభూషణ్ వంటి అవార్డులు ఎవరికీ లభించలేదు. ఐ.టి.సి. వారు సంగీత రీసెర్చ్ అకాడెమీ (కలకత్తా)వారి ఆధ్వర్యంలో ' స్వర్ణసంఖ్య' అనే నృత్యోత్సవం హైదరాబాదులో నిర్వహించారు. అందులో శోభానాయుడు, సోనాల్ మాన్‌సింగ్, యామినీ కృష్ణమూర్తివంటి కళాకారిణులెందరో పాల్గొన్నారు. పోతుకూచి సాంబశివరావుగారు 'తెలుగు చారిత్రిక నవల' అనే సభను ఏర్పాటు చేశారు. గత నూరేండ్ల తెలుగు చారిత్రక నవలాపరిణామం గురించి మాట్లాడాను. సభకు మాజీమంత్రివర్యులు దామోదరం మునిస్వామిగారు అధ్యక్షత వహించారు. 'తన్మయి' సంస్థ ఆధ్వర్యంలో జొన్నలగడ్డ అనూరాధ చక్కని కూచిపూడినృత్యం ప్రదర్శించింది త్యాగరాజగానసభలో. ఇటు ఎండలు, అటు రాజకీయాలవేడికూడా క్రమంగా పెరుగుతున్నది. వివరాలు మళ్ళీ రాస్తాను. అందాకా సెలవు.

**– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ ఎం.ఏ.,పిహెచ్.డి.,– చారిత్రక నవలాచక్రవర్తి, –ఫిబ్రవరి 25, 1993.**

2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, A.P. INDIA, Phone: 864668.


This page is donated by the Law Office of

**Elizabeth Anne Lamb**

277 Broadway, Suite 1308, Corner of Chambers St. & Broadway
New York, NY

**Tel: (212) 385-0222, Fax: (212) 766-0077**

NRI Services

# "I couldn't go to an Ivy League School. But I want to make sure my children do!"



## Introducing ANZ Grindlays **Children's Graduate Plan**

As a parent, it's your dream to send your children to the best School. But you know how expensive education in an Ivy League School is - a professional course in management, medicine, engineering or law can cost you upward of $ 40,000 a year.

### Tax benefits and rapid growth

Now ANZ Grindlays Bank can make your dream a reality. With Children's Graduate Plan. A unique savings plan which offers the added advantage of tax exemption.

The plan works under the provisions of the Uniform Gifts to Minors Act (UGMA). You can gift up to $ 10,000 each year per parent, to each of your minor children. Your gift to your child is free from US Gift Tax. When combined with the high returns of an FCNR deposit, the growth opportunity created is a benefit available only to NRIs.

### Choose your own savings program

Depending on your income, you can decide on how much you want to save every year. Your deposit will be placed under the FCNR program of RBI. This way, your savings earn very high returns, plus, you also save on taxes.

This excellent opportunity comes to you from ANZ Grindlays Bank, India's first and largest foreign bank, offering a range of products and services tailor-made for NRIs.

Discover ANZ Grindlays Children's Graduate Plan. And let your NRI status work to your children's advantage.

*These deposits are offered under the Foreign Currency Non Resident Deposit Plan of the Reserve Bank of India, and are subject to the rules and regulations governing these deposits.*

*The deposits are not insured by FDIC or any other deposit insurance corporation in the USA.*

**Talk to Mr. Anil Chaturvedi, Vice President and Senior Representative or Mr. Suresh Kumar, Asst. Vice President and Representative, before you decide on your next savings plan.**

# CALL 1-800-6767-NRI

For more information, mail this coupon.

"I want to make sure I can afford to send my children to an Ivy League School. Please rush my free ANZ Grindlays Children's Graduate Plan Information Package."

(Please fill in capital letters)

Name: ______

Address: ______

City: ______ State: ______ Zip: ______

Telephone (Day): ______ (Home): ______

Please mail to: Mr. Anil Chaturvedi, Vice President & Senior Representative (Americas), ANZ Grindlays Bank, 120 Wall Street, New York, NY-10005, USA. Tel.: (212) 820-9800/1-800-6767-NRI

**ANZ Grindlays Bank**
Non Resident Indian Services

120, Wall Street, New York, NY – 10005, USA. Tel.: (212) 820-9800/9107 9112/9132/9133/9134/1-800-6767-NRI.

Ogilvy & Mather Direct 3362

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక



# తెలుగు కళాసమితి, న్యూజెర్సీ

# రాజాలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే కథల పోటీలో మార్పు

శ్రీ రాజాలక్ష్మీ ఫౌండేషన్‌వారి ఆధ్వర్యంలో... తెలుగు కళా సమితి (న్యూజెర్సీ), 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక సంయుక్త నిర్వహణలో కథలూ, కార్టూన్లపోటీ జరపనున్నట్టూ, ఫిబ్రవరి 20ని అందుకు ఆఖరి గడువుగా నిర్ణయించినట్టూ, మా పాఠకులకు తెలిసిందే.

అలాగే, కథకు 500 రూపాయిల చొప్పున 18 కథలను పోటీ ద్వారా ఎంపిక చేస్తామని ప్రకటించిన సంగతీ తెలిసిందే. అయితే, రచయితలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలన్న 'తెలుగు కళా సమితి' వారి కోరిక మేరకు, ఎంపికైన 18 కథల నుంచీ ఒక అత్యుత్తమ కథనూ, మరొక ఉత్తమ కథనూ నిర్ణయించాలనీ వీటికి వరుసగా, రూ. 2,500లనూ, రూ. 1,500లనూ నగదు బహుమతిగా ఇవ్వాలని సంకల్పించామనీ తెలియజేయడానికి సంతోషిస్తున్నాం.

ఈ మార్పును రచయితలంతా ఆమోదించి మరింత ఉత్సాహంతో పోటీలో పాల్గొంటారని ఆశిస్తున్నాం. కార్టూన్ల పోటీ విషయంలో మాత్రం మార్పు లేదని మనవి.

## నిబంధనలు

* తెలుగువారి జీవిత చిత్రణ లక్ష్యంగా మీరు పంపే కథలు అమెరికాలోని ఆంధ్రులకు అర్థమయ్యేలా సులభశైలిలో, సరళమైన భాషలో వుండాలి.
* వ్రాతలో కథ మూడున్నర అర తావులు వుండాలి.
* అనువాదకథలు, అనుకరిస్తూ చేసిన రచనలు స్వీకరించడం జరుగదు కనుక – రచయితలు తమ రచన(లు) అనువాదం, అనుసరణ కావని స్పష్టంగా పేర్కొంటూ హామీపత్రాన్ని జతపరచాలి.
* ఒకరు ఎన్ని రచనలైనా పంపవచ్చు.
* కలం పేరు అచ్చులో వినియోగించేందుకు మాత్రమే పరిమితం. రచ్ఛనతోపాటు పూర్తి చిరునామా విధిగా వుండాలి.
* ప్రచురణకు అంగీకరించని రచనలను తిప్పిపంపడం సాధ్యపడదు కనుక, స్టాంపులు అంటించిన కవర్లు జతచెయ్యనవసరం లేదు.
* బహుమతి రచనల గురించి, సాధారణ ప్రచురణల గురించి తుది నిర్ణయం సంపాదకవర్గానిదే.
* బహుమతి పొందిన కథలు, సాధారణ ప్రచురణకు ఎంచిన కథలు ముందుగా 'ఆంధ్రజ్యోతి' సచిత్రవారపత్రికలో అచ్చయి, ఆ తరువాత న్యూజెర్సీ తెలుగు కళాసమితి వారి మాసపత్రిక 'తెలుగుజ్యోతి'లో నెలకొకటి చొప్పున ప్రచురితమౌతాయి. కార్టూన్ల ప్రచురణకు కూడా యిదే పద్ధతిని అనుసరిస్తాము.
* 'క్యాప్షన్' లేని కార్టూన్లకు ప్రాధాన్యత వుంటుంది.

**కథలు, కార్టూన్లకు గడువు : ఫిబ్రవరి 20**

మీ రచనలను పంపవలసిన చిరునామా: తెలుగు కళాసమితి, న్యూజెర్సీ వారి కథల పోటీ, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పోస్ట్ బాక్స్ నెం. 712, లబ్బీపేట, విజయవాడ – 520 010

గమనిక: ఈ పోటీ విషయమై ఎవరికైనా సందేహాలు వున్న పక్షంలో నేరుగా ఎడిటర్‌కి రాసి తెలుసుకోవచ్చు.

## ఉగాది

ఉగాది పండగ జగాలు నిండగ లేవండమ్మా కోయిలలు
పాడండమ్మా గీతికలు
కొమ్మలనూగెను కోయిలపాటలు పూయండమ్మా మావిళ్ళు
ఆమని నిండిన లోగిళ్ళు.

వసంతలక్ష్మికి స్వాగతమనరే కమ్మనిపాటల తుమ్మెదలు
విందులకోసం పూవుల దోనెల సంతరించరే తేనియలు
కొమ్మా రెమ్మలు వసంతశోభకు కూర్చండమ్మా పందిళ్ళు
రంగురంగుల రంగవల్లికలు తీర్చండమ్మా ముంగిళ్ళు.

జాజీ జవాది కస్తురి దెచ్చి గంధము పూయరె తెమ్మెరలు
జాబిలి నవ్వుల సన్నని జల్లుల చందనమీయరె వెన్నెలలు
జలతారంచుల జరీలచీరల సన్మానించరె తారకలు
బంగరు రంగుల సింగారాల పల్లకి మోయరె శారికలు.

– దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*

## కొండలస్వామీ!

కొండలకొండల నడుమ – కొలువున్న నాస్వామి
కోరికలు తీర్చేటి – కొండంత స్వామీ
సిరులిచ్చు నా స్వామి – శ్రీ శ్రీనివాసా
కరుణతో మమ్ము – కాపాడవయ్యా... ।కొండ।

సప్తశిఖరాలెక్కి – కోనేటిలో మునిగి
నీపాద సేవకై – వేచియున్నాము
కొండకొండకు నిన్ను – వేడుకున్నాము
లోకాలనేలేటి – కోనేటిరాయా... ।కొండ।

వెలలేవు నాస్వామి – వడ్డికాసులు నీకు
ఎన్నికాసులు నీకు – కొలిచేము స్వామి
నీ యెదుట నిలిచాను – నిరుపేదనై నేను
కాపాడరావయ్య – కరుణాకటాక్ష... ।కొండ।

– నాగలక్ష్మి కొంకపాక
*Chicago, IL*




**BHARATANATYAM**
# ADAVU

# A UNIQUE DANCE NOTATION
**First of its kind in the world**

Basic dance units of Bharatanatyam

The author, Rathna Kumar (popularly known as Rathna Papa), is a well known exponent of Kuchipudi and Bharatanatyam, a respected teacher and choreographer. She has learnt her art from two great gurus - Kalaimamani K.J. Sarasan and Kalaprapoorna Dr. Vempati Chinna Satyam.

*Most books published on this subject failed to attract the attention of the foreign. students of Indian dance. This book is almost like 'Teach yourself Bharata Natyam'.*
(Dr. Pappu Venugopal Rao, Director, American Institute of Indian Studies)

*Bharata Natyam cannot be learnt from a book but only from a competent teacher, but after a student completes training, a reference book or 'remembrancer' will be found highly useful when the teacher is not at hand. I heartily commend this book to all students and teachers.*
(Dr. T.S. Parthasarathy, Fellow, Sangeet Natak Academy)

*Notation for Bharatanatyam is a long felt need and Rathna has cleverly conceived a simple method for this purpose. Even though the book and video are meant mainly for students abroad, they will be quite useful to one and all interested in dance.*
(Dr. Arudra, Scholar & Dance Critic)

Rathna Kumar - Director - "ANJALI" Center for Indian Performing Arts
8030 Oakington, Houston, Texas 77071
(Tel) 772-ARTS

Book $15 U.S
Video $45 U.S
Both $50 U.S

Over 2000 copies sold
**Order yours today**




*Answer to February 1993 Question of the Month*
*Q: Which is the biggest/richest Corporation in America?*
*A: General Motors Corporation with Headquarters in Detroit, MI.*

*March 1993 Question of the Month:* *K.V. Rao*
*Q: Before 1973, which sports/games had the leading 'paying customer' earnings?*
*(Answer in the next month's issue.)*

# 6. అమెరికాలో మన దేవాలయాలు

'శ్రీనివాస్', Rockland

ఈ మధ్య అయోధ్య మసీదు శిథిలం చెయ్యబడినప్పటినుంచీ మన హిందూత్వం, ఇండియా సెక్యూలరిజమ్ కొద్దిగా దెబ్బతిన్నాయి. మనలో కొందర్ని, నిజానికి హిందువులని - ఫెనటిక్స్‌గా, హిందూయిజమ్‌ను ఒక కల్ట్‌గా పరిగణించడం, హిందూ దేవాలయాలను నాశనం చేయడం చదువుతున్నాం. పర్యవసానంగా మన దేవాలయాలను కాపాడుకునే అవసరం, దానికి తగుచర్యలు తీసుకోవాలసిన అవసరం ఈ దేశంలో కూడా వస్తోంది. అమెరికాలోని మన దేవాలయాల గురించిన నా అభిప్రాయాలు, నాకు తెలిసిన విషయాలను కొన్నింటిని ఈ క్రింద వ్రాస్తున్నాను.

మనవాళ్ళు చాలామంది ఈ దేశంలో దేవాలయాలనిర్మాణంలోనూ, నిర్వహణలోను ప్రముఖపాత్ర వహిస్తున్నారు. మన హిందూసాంప్రదాయం ప్రకారం స్నానానంతరం నిత్యపూజ చేసుకోవడం పరిపాటి. మనదేశంలో దేవతార్చన చేయడానికి, చిన్న చిన్న వూళ్ళల్లో ఇప్పటికీ పూజాబ్రాహ్మడు వస్తుంటారు, కొంచెం కలిగినవాళ్ళ యిళ్ళకు నిత్యపూజ చేయడానికి. అమెరికాలో అయితే, ముఖ్యంగా స్త్రీలు విధిగా స్నానానంతరం దేవుడికి దీపం పెట్టి పూజచేయడం అలవాటుచేసుకున్నారు. మగవారయితే, టైములేదనో, మరేకారణం చేతో ఎవ్వరూ యిది దినచర్యగా చెయ్యడంలేదు. అందువల్ల దేవాలయాల, కమ్యూనిటీసెంటర్ల నిర్మాణం అవసరం. మనవాళ్ళలో దేవుడంటే అతిభక్తి, భయమూనూ. పూజలంటే చాలామందే వస్తారు. అందుకనే ఈ దేశంలో పెక్కుదేవాలయాలకు అధికంగా విరాళాలనిచ్చినవారు తెలుగువారే. వారందరికీ మనం ఋణపడివున్నాం.

మొదట దక్షిణాది దేవాలయాలు న్యూయార్క్‌లోనూ, పిట్స్‌బర్గ్‌లోనూ నిర్మించబడ్డాయి. ఆ తరువాత మరో 18 దేవాలయాలు దేశం నలుమూలలా వెలిశాయి. ఈ దేవాలయాలన్నీ మన మతసాంప్రదాయాలను అనుక్షణం పాటిస్తూ, కల్చరల్, కమ్యూనిటీ ఫంక్షన్స్, వివాహవేదికలుగా మున్ముందు మరిన్ని వసతులతో కమ్యూనిటీ సెంటర్స్‌గా ఉపయోగపడుతున్నాయి. ముందు కొంచెం డబ్బు ఇబ్బందులను ఎదుర్కొన్నా రానురానూ సెల్ఫ్‌సపోర్టింగ్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా చిన్నవూళ్ళలో స్థాపించినవి - జాక్‌సన్, ఫ్లింట్, డేటన్, ఆల్బనీ, రోచెస్టర్, సాన్ అంటోనియోలలో అప్పుచెయ్యకుండా కట్టారు. వీటన్నింటిలోనూ తెలుగువారి ఉదారత చాలా హెచ్చుగా ఉన్నట్లు వదంతి. వారందరికీ మనం ఋణపడివున్నాం.

ఇప్పుడు ఈ 20 దేవాలయాలనిర్వహణలో మన బాధ్యతలేమిటి?

మొదటిది: రాజకీయాలకు ప్రాధాన్యతనివ్వకుండా దేవుడికి దాసులందరూ సమానమేనని గుర్తుకు తెచ్చుకుని, పర్సనల్ ఈగోలకు తావివ్వకుండా, అన్ని వర్గాలనుండీ ఫీలింగ్ డీలింగ్‌లు లేనివారిని, దేవుని దర్శనం తరచూ చేసుకునేవారిని నియమించడం (ఎన్నుకోవడం) వల్ల వారికి మోటివేషన్ కలిపించినవాళ్ళమవుతాం.

రెండవది: మన పిల్లలకు హిందూమతం గురించి చెప్పవలసిన అవసరం కూడా వుంది. ఈ విషయాలు అందరికీ అర్థం అయ్యేవిధంగా వారం వారం లెక్చర్లు, మనదేవుళ్ళు, దేవతార్చనలు, పండుగలు, పూజలూ, పునస్కారాలను గురించిన కోర్సులను ఏడాదికి రెండు సెమిస్టర్లు ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఇదీగాక పై వాటిని గురించిన పుస్తకాలను అచ్చువేస్తేకూడా బాగుంటుంది. వాటిని చదివి మనపిల్లలు వారి క్లాసుపిల్లలకు మన హిందూయిజమ్ కల్ట్‌కాదనీ, మన పద్ధతులను గూర్చి చెప్పగలిగే అనుకూలం కల్పించినవాళ్ళమవుతాం. పూజల్లో మనతోపాటు మనస్ఫూర్తిగా పాల్గనే అవకాశం కల్పించినవాళ్ళం కూడా అవుతాం. అంతేకానీ, వాళ్ళకు అర్థంకానీ మన ఆచమనీయాలు, పొగలూ, మంటలూ పెట్టి, అంగవస్త్రంతో అపశుభ్రంగా కన్పించే మన ప్రీస్టుల శ్లోకాలతో మీరూ మాతోపాటు పూజలను చేయమనడం సబబుకాదు.

మూడవది: ఈ దేవాలయాలలో బాగా చదువుకున్న పూజారులను ఇండియానుండి తెప్పిస్తున్నారు. ఇంతవరకూ వాళ్ళు మనం చెప్పినట్టు చేస్తున్నారు. అమెరికాలో మన పూజాపునస్కారాలకు మనం అలాట్‌చేసే సమయం తక్కువకాబట్టి వారికి మన దృక్పథాలు ముందే చెప్తే బాగుంటుంది. అదీగాక బోర్డ్‌మీటింగులలో వారిని అబ్జర్వర్స్‌గా వేసుకుని, వారి సలహాలను కూడా తీసుకుంటే బాగుంటుంది. వీళ్ళ వృత్తికి కూడా అందరిలాగే ఫ్రింజ్ బెనిఫిట్స్, మోటివేషన్ చూపిస్తే మరింత బాగుంటుంది. ఎందుకంటే వాళ్ళు అమెరికాలో నాలుగురోజులుండగానే, ఇక్కడి ఫ్రీ ఎంటర్‌ప్రయిజ్ చూసి వాళ్ళుకూడా స్వంత ఫ్రీ ఎంటర్‌ప్రయిజింగ్ చూపించి ఫ్రీలాన్సర్లుగా తయారవుతారు. ఈ రోజుల్లో జరుగుతున్న పెళ్ళిళ్ళను, పూజాపునస్కారాలను అన్ని దేవాలయాలలో ఒకేవిధంగా చేసేటట్టు విధానాలను ఏర్పరచేటట్టుచేయమనడం వల్ల వాళ్ళకు ఒక పద్ధతిని కల్పించినవాళ్ళమవుతాం. అదేగాక, వారికీ ఒక యూనియన్‌లాగా ఏర్పరచి వాళ్ళ బాగోగులను నిర్ణయించుకోమనడంవల్ల వాళ్లూ ఉత్సాహంగా పాల్గొని పదికాలాలపాటు ఈ దేవాలయాలను వృద్ధిలోనికి వచ్చేటట్లు చేయగలరు.

ఈ దేశం వచ్చి సమయమున్నప్పుడు దేవాలయానికి వెళ్ళడం లేదా ఏదో రెలిజియస్ ఫంక్షన్స్‌ను యింట్లో పెట్టి అందర్నీ పిలవడంలాంటి మంచిపనులను చేస్తున్నాం. రేపు మన పిల్లల హయాం వస్తే, గయానా, ఫీజీలలోలాగా, వాళ్ళు మన ఫంక్షన్స్‌ను స్ట్రీమ్‌లైన్ చేసి, పాలిటిక్సుకు, పర్సనాలిటీస్‌కు ప్రాధాన్యం యివ్వకుండా మన కల్చర్, రెలిజియస్ ఐడెంటిటీ తప్పక నిలబెడుతారు. ఆ నమ్మకం నాకుంది. నమస్తే.

( ఈ వ్యాసంలోని అంశాలు, అభిప్రాయాలు అన్ని రచయిత స్వంతంవి.... సంపాదకులు)


**BHAVATH SAI ENTERPRISES**

**For All Your SAREE Needs**

Marriages/Occasions

Kanjeevaram Silks, Mysore Silks, Kosa Silks,

Kalakshetra, Venkatagiri, Paturu, Gadwala etc.

Latest Designs/Wholesale Enquiries Invited

**RANJANI POTHURI**

(908)308 1709 (Evenings)

# కారణపురుషుడు అన్నమయ్య

– వసుంధరా శ్రీనివాస్, Staten Island, NY

సకలధర్మముల పరిజ్ఞానం మానవునిలో దిగజారకుండా హెచ్చరించుటకు తగినకాలంలో ధర్మపురుషుల జన్మం కావడం సహజసిద్ధమే. అట్టి "ఎందరో మహానుభావుల"లో ఒకడు తాళ్ళపాక అన్నమయ్య. పారంపరిక అధ్యాత్మసంపత్తినీ, వ్యావహారిక నీతినియమాల ప్రభావమునూ భారతీయుల స్మృతిపథకములో దృఢీకరించుటకు, ఆంధ్రదేశములోని ఒక కుగ్రామంలో ఉదయించిన జ్ఞానభాస్వరుడు ఇతను. ఇందులకు ఆ కారణపురుషునకు అనుగ్రహింపబడిన సాధనం – హృదయంగమసులభసరళ పదరచనానైపుణ్యం శ్రావకులకు ఆకట్టుకొనే గానమాధుర్యం.

"చందమామ రావో, జాబిల్లి రావో, మంచికుందనపు పైడికొర వెన్నపాలు తేవో" అని చిట్టిచిన్నారుల చిలిపిపాటలనుండి, "హేఅవెక్కసమగు శ్రీవేంకటేశనామము, నెల సులభము ఫలమధికము" అని వేదాంతపరమావధివరకూ గానంచేసిన వైష్ణవసిద్ధాంతి అతను.

15వ శతాబ్దంలో అన్యదేశీయుల, అన్యమతీయుల అనుచితప్రవేశంతో "Might, not right!" అనుసిద్ధాంతం ప్రబలమగుచుండిన సన్నివేశంలో, ఒక కారణపురుషునిగా, శ్రీవేంకటేశ్వరుని పరమ భక్తులగు నారాయణసూరి, లక్కమాంబలకు, వరప్రసాదంగా జన్మించాడు అన్నమయ్య. మహాకవియైన తండ్రి, మధురగాయనియైన తల్లియొక్క భగవద్భక్తి, కవితాశక్తి, గానరక్తి యొక్క త్రివేణీసంగమము అన్నమయ్యలో ప్రవహించినది. 1408లో వైశాఖ పున్నమియందు అతని జననమయ్యింది.

సామాన్యశిశువులవలె గాక, ఆ బాలుడు అనుక్షణం ప్రకృతిపరిసరాలలో ఆడుతూ, భగవత్సృష్టిని ఆనందించుచూ, ఆ ఆనందానుభవాన్ని చిన్నారిపాటలచే ఇతరులకు అందింపజేసెడివాడు. పల్లెపడుచుల జానపదకార్యక్రమాలలో పాల్గొనుచూ, ఇలవేల్పు వెంకటరమణుణ్ణి, వారిచే కొనియాడించెడివాడు. "సువ్వి సువ్వి సువ్వని సుదతులు దంచెదరోలాల..." అని వారితో పాడించేవాడు. దేవాలయాల సామూహికభజనలలో, కవి సముదాయం కావ్యగానంలో – అంతటా అన్నమయ్య పాత్రవహించడమే. ఎక్కడ సంగీతమో అక్కడ అన్నమయ్య; ఎక్కడ అన్నమయ్యడో అక్కడ సంగీతం. అన్నమయ్యతో సంగీతం, సంగీతంతో అన్నమయ్య పెరుగుతూ ఉండగా, ఆ సంగీతంలో సత్యధర్మముల అంతరార్థం; అంతరాళంలో భారతీయ అధ్యాత్మిక చింతన; ఆ చింతనలో భగవంతుని మహిమల గుణగానంలో అతను తాదాత్మ్యం చెందుచూ ఈ లోకాన్నే మరచెడివాడు. "నారాయణతే నమోనమో, భవ నారదసన్నుత నమోనమో" అని తన్మయం చెందేవాడు.

ఇట్లు తన్మయత్వంలోగల అన్నమయ్య, ఒక రోజు అడవిమార్గంగా వెళ్ళుచుండిన యాత్రార్థుల వెంట "ఎండగాని వానగాని, ఏమైనాగాని, కొండలరాయుడే మాకు కులదైవం" అని పాడుతూ తన "కొండలరాయుని" క్షేత్రం చేరుకొన్నాడు.

హరివాసమైన సప్తాద్రియొక్క అద్భుత దర్శనం, సప్తఫణి ఆదిశేషునివలె అతనికి గోచరించినది. చిందులుత్రొక్కుతూ పాడసాగినాడు "అదివో అల్లదివో శ్రీహరివాసమూ! పదివేల శేషుల పడగల మయము..." ఆనందాతిరేకంలో కొండపైకి ధావించినాడు. చిన్నారి పాదములు ఓర్వలేని శ్రమను ఓదార్చుచూ కన్నతల్లివలె అలమేల్మంగ అతనికి సాంత్వనమిచ్చినది. తనకు తెలియకుండానే ఆ బాలునినోట "అలమేల్మంగ శతకం" వెలువడింది. "అలమేలుమంగా నీ అభినవరూపము, జలజాక్షు కనులకు చవులిచ్చేవమ్మా..." అని ఆమె అతిశయరూపాన్ని పొగడినాడు. కొండ శిఖరాన్నిఇ చేరుకొన్న అతనికి, ఆ క్షేత్రమంతటా పరమపవిత్రమైన శ్రీవారిపాదాలే వ్యాపించినట్లు అగుపడింది. "బ్రహ్మ కడిగిన పాదము, పరబ్రహ్మము తానె నీ పాదము" అని మైమరచి పాడినాడు. పవిత్ర పుష్కరిణిలో స్నానమాడి బంగారు వాకిలికి పరుగెడినాడు. శ్రీశేషశైల శిఖరాగ్రమూర్తి దివ్యమంగళవిగ్రహం దర్శించగానే "గోవిందా గోవిందా" అని తన్మయం చెందాడు. "గోవిందాశ్రిత గోకులబృంద పావన జయజయ పరమానందా" అని పరమానంద భరితుడైనాడు. బాహ్యప్రపంచమును పూర్తిగా మరచి, మంత్రముగ్ధుడై జనార్ధనసేవకు అంకితమయ్యాడు. అతని జన్మకారణానికి సూక్తవేదిక తిరుపతిక్షేత్రమయ్యింది. పరిశుద్ధులుకాగల భావనతో భగవత్సాన్నిధ్యాన్ని చేరుకొనే లక్షలాది యాత్రార్థులలో, సత్యాన్ని అర్జించి తెలుసుకొనే ఆసక్తి కలిగించుటకు తగిన ప్రాంగణమైంది తిరుమల. మాధవసేవలో మానవసేవ, జీవనోద్దేశ్యమైంది. ఎవరెవరి ధర్మమునూ, సంస్కృతినీ వారికి గుర్తుచేయు హృదయంగమ పాటలతో, వారి జ్ఞాన చక్షువులు తెరిపించి, సత్యము వద్దకు వారి దృష్టిని మరలించుటయే అతని దినచర్య అయ్యింది. "తన సంసారం, తన జీవితం" అనునది నిరర్థక స్వార్థమని తృణీకరించినాడు అతను.

అతని ఉనికిని తెలుసుకొన్న తల్లితండ్రులు, స్వగ్రామం తీసికొనివెళ్ళి, వివాహాదులు జరిపి, సహజజీవితంలో ప్రవేశపెట్టుప్రయత్నం నిష్ఫలమైంది. జలబాహిరమైన చేపవలె విలవిలలాడుతూ, మిథ్యాజీవితంలోనుండి సత్యప్రచారం చేయడం అసాధ్యమని, మరలి తిరుపతి చేరుకొన్నాడా యువకుడు. "ఆత్మానంద పరమానందానికి ఒక్కటేమార్గం, ఆ సర్వశక్తునిలో సంపూర్ణ శరణాగతి..." అని ద్విగుణీకృతభక్తితో బోధింపసాగాడు. "భావములోన, బాహ్యమునందున, గోవింద గోవింద యని కొలువవో మనసా..." అని కోరినాడు.

ఇటు కర్తవ్యనిరతుడైన అతను, దేవదేవునిచే "దినానికొక్క కీర్తనతోనైనా సత్య బోధన చేయు" నట్లు ప్రేరేపణ కలిగినట్లు గ్రహించి "గానయజ్ఞం" చేయసాగినాడు. సరళ సులభ తెలుగులో, నిత్యసహజనిరూపణలచే, అతని కీర్తనలు అందరి మనస్సున నాటుకోసాగాయి. జనప్రియమైనాయి. విద్వాంసుల్ని అచ్చరువు పరచినాయి. అజ్ఞానులకు వివేకాన్ని, నాస్తికులకు ఆస్తికత్వాన్ని ప్రసాదించినవి. శ్రావకులను, గాయకులను, ఆధ్యాత్మ చింతనలో దింపి "నానాటిబతుకు నాటకము, కానక కన్నది కైవల్యము..." అని ఆలోచించుటకు ప్రేరేపించినాయి. సాధారణ మానవుణ్ణి కూడా ఆత్మ, బ్రహ్మ జిజ్ఞాసంలో పూనించి, సర్వ సామ్య సిద్ధాంతాన్ని తెలియజేసినాయి. "తలమేల కులమేల? తపమే కారణము. యెలమి హరిదాసులు యేజాతియైననేమి?". "విజాతులన్నియు వృధా వృధా. అజామిళాదులకది ఏజాతివి?ఆ అతందనానా ఆది, .యెందైన బ్రాహ్మణుడు మెట్టుభూమి ఒకటే, చండాలుడుండే సరిభూమి ఒకటే" అని అన్ని మనస్తత్వాలవారికీ సర్వసమానత్వాన్నిలుపదేశించాడు. భక్తిపరిణత సమాధిలో భక్తి, శృంగార రసములు ఒక్కటేయని భక్తి శృంగార కీర్తనలు పాడినాడు. "ఏమొకో చిగురుట ధరమున ఎడనెడ కస్తూరి నిండెనో, భామిని విభునకు రాసిన పత్రము కాదుకదా" అని భక్తి పారవశ్యాన్ని సూచించినాడు. అన్నమయ్యసంకీర్తనల ప్రభావం నలుమూలలా వ్యాపించింది. వేంకటేశ్వరాంకితుడైన అన్నమయ్యను, స్వామిప్రేరేపణ వల్ల తిరుపతిలో ఆచార్యులు, వైష్ణవ సిద్ధాంతంలోకి ప్రవేశపెట్టారు, అన్నమయ్య 'అన్నమాచార్య'లైనాడు.

అతనికీర్తి విని, అతనిని సన్మానించి పోషించుటకు తనసభకు ఆహ్వానించిన రాజు, తనము గురించి పాడమని కోరినపుడు "భగవంతుని కీర్తనకు అంకితమైన ఈ నాలుక, మానవ మాత్రుని కీర్తింప జాలదు" అని రాజాదరణను నిరాకరించి "మనుజులలో పుట్టి, మనుజుని సేవించి, అనుదినమును దుఃఖమందనేల?" అని ప్రశ్నించినాడు. ఫలితం – రాజాగ్రహం, కారాగారవాసం. కారాగృహంలోనూ అతని 'గానయజ్ఞ' ఎడతెగకుండా సాగినది. "గజేంద్రుని పిలుపు మన్నించి, ద్రౌపది మొర ఆలకించిన ఓ పరమాత్మా, నాకు ఈ భవభంధములనుండి ఎందుకు ముక్తిక అందించవు" అని "నీ దాసుల బంధములు నీవు దీర్చెదా" అని ఆలపించి నాడు. సంకెళ్ళు తెంచుకుని వడ్డాయి! రాజభటులు దిగ్భ్రాంతులైనారు! రాజుకు జ్ఞానోదయమై, అతని అంతర్చక్షువులు తెరుచుకున్నాయి. 'అహం'ను వదలి, అన్నమయ్యకు దాసుడై, ధర్మ రక్షణకు నిరతుడైనాడు రాజు.

అన్నమాచార్యుల భక్తి పరిపక్వమైన సంకీర్తన, భారతీయ అధ్యాత్మసంపదయొక్క అగాధమైన ప్రభావాన్ని నిరూపించిన సందర్భములూ వచ్చినాయి. ఆ శతాబ్దంలో భారతదేశాన్ని అక్రమంగా ప్రవేశించి, దేవాలయాల్ని ధ్వంసం చేసి, విగ్రహాల్ని దోచుకున్న పరదేశీయుల అనౌచిత్యాన్ని, అతివేదనతో అన్నమయ్య, ఒకతూరి భగవద్భక్తులైన ఆంజనేయ, గరుత్మంత, కార్తవీరార్జునులలో మొర బెట్టుకున్నాడు. "ఇందిరా రమణుని తెచ్చి ఇయ్యరో మాకిటువలె..." "పూజ వేళయింది, మా దేవుణ్ణి మాకుతెచ్చియ్యండి..." అని వేడుకున్నప్పుడు, ఒక విచిత్ర మర్కటం ఆ దొంగల గుడారాన్ని ధ్వంసం చేసి, దేవమూర్తులను యధా స్థానం చేర్చి, ధర్మద్రోహుల అజ్ఞానతిమిరాన్ని దూరికరించింది.

తిరుపతీశుని నిత్యసేవకు అంకితంచేసుకున్న ఆచార్యులు, మిత్య పూజాసేవలోనే తన 'గానయజ్ఞం' సాగించినారు. 'సుప్రభాతం' మొదలు అర్ధరాత్రి 'ఏకాంతసేవ' వరకూవుత్సవ కీర్తనలతో దైవకైంకర్యం, ధర్మప్రచారం ఒసగపూనినాడు. "విన్నపాలు వినవలె వింతవింతలూ, పన్నగపు దోమతెర పైకెత్తవేలయ్యా..." అని తిరుమలేశుని మేలు కొలుపుతూ, ముల్లోకానికీ అధిపతినైన ఆ శ్రీనివాశుని వక్షస్థలములోనే వెలసిల్లిన లక్ష్మీదేవి రసికతను కొనియాడినాడు. "పలుకుతేనెలతల్లి పవళించెనూ! కలికితనమున విభుని కలసినదిగాన" అని ఆ తల్లిని కీర్తించినాడు. ప్రతి శుక్రవారం అలమేల్మంగాసహితుడైన వెంకటేశునికి 'శుప్రభాతం' తరువాత జరుగు పన్నీటి అభిషేకం పునుగు జవ్వాది పచ్చకర్పూరాదుల లేపనాదుల సేవను, హృదయాంతరాళలోనే "కంటి శుక్రవారము గడియ తీడించ, అంటి అలమేల్మమంగ అండనుండీ స్వామిని" అని తిలకించినాడు. నిత్య కల్యాణం, పచ్చతోరణంగా పగలంతా నిర్విరామంగా భక్తులను అనుగ్రహించి అలసిపోయిన భక్త పరాధీనుణ్ణి 'ఏకాంతసేవ'లో "ఉయ్యాల బాలుని ఊచెదరు..." అని జోలపాటతో శయనింపజేసాడు.

అప్పటికీ తన గానసంకీర్తనతో "ఆంధ్ర పదకవితాపితామహుడ"ని కీర్తిపొందిన ఆ జ్ఞానవృద్ధుని వద్దకు, అప్పుడే దాసశ్రేణిలో చేరిన పురందర రాసు, కర్ణాటకమునుండి, అతని ఆశీర్వదించినాడు. "శరణు శరణు సురేంద్రవందిత శరణు శ్రీసతినాయకా" అని పాడుచుండిన అన్నమయ్య భావన దాసులో ప్రతిస్పందించి, అతని భక్తివీణను మీటి, "శరణు సిద్ధి వినాయకా, శరణు విద్యాప్రదాయకా" అని తొలి దైవకృతిగా ప్రతిధ్వనించింది. ఆచార్యులచే "కర్ణాటక సంగీతపితామహు"డని ఆశీర్వదింపబడినారు, దాసులు. "పురుషోత్తముడ నీవు, పురుషాధముడనేను; ధరలోనాయందు మంచితనమేది" అన్న ఆచార్యుల శరణాగతి "మందమతియో నాను, మదనజనకను నీను" అనిదాసులో ప్రతిబింబించిణది. 300 వందల సంవత్సరాల తర్వాత శ్రీ త్యాగరాజస్వామిలో "దుడుకుగల నన్నే దొరకొడుకు బ్రోతురా" అని ఆత్మ విమర్శణకు దారిచూపి, అన్నమయ్య 'తొలి వాగ్గేయకారు' లు 'సంకీర్తానాచార్యులు' అయ్యారు.

తన ఇష్టదైవమే కాక, భగవంతుని అవతారములను కొనియాడుచూ "రాముడు రాఘవుడు రఘుకులుడితడు, భూమిజకు పతియైన పురుషనిధానము" అని, రామావతారం వేదాంత విజ్ఞాన శాస్త్రంలోని పరమార్థం, ఆదినుండి అనాదివరకూ అర్థించువారికీ, అర్చించువారికీ పరబ్రహ్మ స్వరూపమైన ప్రధమ అర్చావతారమని వక్కాణించినారు. శ్రీ కృష్ణావతారంలోని బాలలీలలో, జగద్వంద్యుణ్ణి బుజ్జగించే ఆ తల్లియొక్క పుణ్యరాశిని "ముద్దుగారేయశోద ముంగిట ముత్యము వీడు..." అని పాడినాడు. బాలకృష్ణునికి విధంగా గోప భామలు చేయుసేవనూ, అందులో వారుపొందు ఆనందాతిశయాన్ని తానే అనుభవించిచూ "ఉగ్గుపెట్టరే ఓయమ్మా..." అని వర్ణించినాడు.

ఇట్లు ఏ ఒడుదుడుకూ లేకుండ 95 పూర్ణ సంవత్సరములు 'గానయజ్ఞా'న్ని సాగించి, 1503 ఫాల్గుణ బహుళ ద్వాదశియందు, అంతిమ పూర్ణాహుతిగా ఆత్మార్పణ శరణాగతి కీర్తనని సమర్పించుకొన్నారు ఆచార్యులు. తన సంకీర్తనలన్నిటినీ ఆ సర్వశక్తునికి సమర్పణ చేయుచూ "దాచుకో నీ పాదాలకుదగ నేజేసిన పూజలివి" అని వేడుకొంటూ "ఓ ఆశ్రితవత్సలా! నిన్ను పొగడగ నేనెవరను?" "నేను అనునది ఎవరు? ఈ కీర్తనలన్నీ నీవే! నీవే నా నాలుక పైనుండి పాడించినావు. ఓ దేవాధి దేవా! నీ సాన్నిధ్యాన్ని పొందుటకు నాకు ఒక్క కీర్తన చాలు. తక్కినవి నీవే నీపాదాలవద్ద భద్రంగాదాచుకో. వచ్చుసంతతివారికి అవి సులభసాధ్యము, అధిక ఫలదాయకము" అని విన్నవించుకున్నాడు. అట్లనే, తిరుమల దేవస్థాన ప్రాకారం లోని ఒక సుభద్ర రహస్య స్థానంలో, రాగి రేకులమీద అతని శిష్యులు రాసిపెట్టిన వేలకొలది కీర్తనలు దాచియుంచబడి, 400 సంవత్సరముల తర్వాత దేవస్థానంవారికి దొరికినాయి. ఆ తామ్రఅభిత పత్రములు పరిశోధన 'అన్నమాచార్య ప్రాజెక్టు' వారు తిరుపతిలో చేబట్టి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, నేదునూరి కృష్ణమూర్తి మొదలైనవారి స్వరకల్పనలతో ప్రసారింపబడసాగినాయి. తన జన్మకారణాన్ని ఒనరించి, కృతకృత్యులై ఈ లోకాన్ని వదలిన అన్నమాచార్యుల సత్యమార్గమును అన్వేషించువారికి అమూల్య నిధి, ఈ పరిశోధన.

"ఇతరులకు నినునెరుగదరమా? సతతసత్యవ్రతులు, సంపూర్ణ మోహవిరహితులు ఎరుంగుదురు నిను, ఇందిరారమణా!"

***********

A pure devotee of God, is as important as God himself! Because, he delivers the message of Godhead to a forgetful humanity!

**********

శ్రీవేంకటేశార్పణమస్తు.

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
**YOUTH RECOGNITION AWARDS**

Nominations of high school or undergraduate college (through 1992-93) students who are TFAS members of good standing are invited for recognition awards. Up to ten candidates will be selected, and one **$100 U.S. Savings Bond** will be presented to each selected candidate at the Deepavali function in November 1993. The selection will be made by a committee represented by the TFAS Board of Trustees and members from the General Body. One or more of the following criteria will be used for selection:

* Service to TFAS (provide one page summary)
* Service to the community in general (provide one page summary)
* Significant (non-academic related) accomplishments (provide documentation)
* Essay on issues and resolutions related to the future of the second generation Indians in the 21st century United States (up to four pages double-spaced, written by the candidate)

Nominations may be prepared by any TFAS member or the candidate. Please send the nominations typed on plain paper by **July 1, 1993** to:

**Nirmala Kocherlakota**
**5 Jasmine Drive**
**Piscataway, NJ 08854**

Good luck!

**Murty P. Bhavaraju**
**President-TFAS**

# నిశ్శబ్ద గాంధర్వం

ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్. ఎం.ఎ. పి.హెచ్.డి., Hyderabad, AP

' సార్ కారు చెడిపోయింది'

నా గుండె గుభేలుమంది. మా డ్రైవరు నైపుణ్యం నాకు బాగా తెలుసు. సుబ్రహ్మణ్యం రిపేరు మొదలెట్టాడంటే క్యాలండరు తేదీలు ఖాయంగా మారుతాయి. కాని, ఇప్పుడు గత్యంతరమేమిటి? ముందు నుయ్యి, వెనుక గొయ్యి తయారయింది పరిస్థితి. వృత్తిరీత్యా నా శత్రువుగా వున్నవానిపై కన్నా ఎక్కువ కోపం వచ్చింది సుబ్రహ్మణ్యం మీద – నిజాని కతని తప్పు లేకపోయినా.

'ఫరవాలేదు సార్. మైనర్ రిపేరే. మీరు కాసేపు చల్లగాలి పీల్చే లోపలే బాగవుతుంది బండి.' మైనరు అంటే సుబ్రహ్మణ్యం పరిభాషలో కనీసం మూడుగంటలన్నా పడుతుందని అర్థం. చుట్టూ చూశాను. ఎదురుగా పొడవైన బ్రిడ్జి. గడియారం ఎనిమిది గంటలు చూపుతున్నది.

'బీచుపల్లి దాకా వచ్చాము సార్. బ్రిడ్జి దాటితే రంగాపురం. దానిపైనే పెబ్బేరు' కారు ఆగకపోయునట్లయితే ఈపాటికి రంగాపురం దాటేవాళ్ళమన్నట్లు చూస్తున్నాడు విసుగ్గా సుబ్రహ్మణ్యం. డిక్కీ తీసి రిపేరు సరంజామా బయటకు లాగుతున్నాడు. నేనొక్కసారి ఒళ్ళు విరుచుకుని చుట్టూ చూశాను. అంతా ఒకటే నిశ్శబ్దం.

ఎక్కడా జన సంచారం లేదు. కొన్ని గజాల దూరంలో కృష్ణవేణమ్మ చాలా నిదానంగా అస్తి- నాస్తి విచికిత్సకు లోనై ప్రవహిస్తూ ఏదో గాంధర్వాన్ని ప్రసరిస్తున్నది. చిరు చలి నన్ను చక్కలిగింతలు పెడుతున్నది. గాలి అలలు, నీటి రొదలు నా గుండెలో ఏదో గలగలమని నినదించి తెలియని మత్తునొకదాన్ని కలిగించాయి. అలా అటు ఇటు పాదచ్ఛాయలు వేస్తూ రోడ్డు మీదనించి కొన్ని గజాల దూరంగా వెళ్ళాను. ఆ వెన్నెల్లో ఏదో ప్రాచీన దేవాలయం ఒకటి అక్కడ వున్నట్లు పోల్చుకున్నాను. కుతూహలంతో మరికొంచెం ముందుకి సాగాను. వేపచెట్టు మీదినుంచి సన్నటి ఈదురుగాలి, సుదూరంగా మినుకు మినుకుమంటూ ఎక్కడో దీపాలు. గుడి గుమ్మం దగ్గర నిలబడి చూశాను. లోపల ఓ ఆముద ప్రదిమ వెలుగుతున్నది. సుబ్రహ్మణ్యం పూర్తిగా తన పనిలో నిమగ్నమై పోయి తక్కిన ప్రపంచాన్ని మరచేపోయాడు. నేనొకసారి గుడిని, చుట్టూ ఉన్న ప్రకృతిని పరిశీలించాను. ఆ దేవాలయం చాలా పాతదిలా కనబడింది. వెలుగు స్పష్టంగా లేకపోవడంతో అక్కడి శిల్పాలు పోల్చుకోలేక పోయాను. పక్కనే కృష్ణా నది. ఏం దేవాలయమో ఇది? ధూప దీప నైవేదాయలు ఉన్నాయా? లేక శిథిలమా? శిథిలమనే మాట గుర్తుకు రాగానే కొంచెం భయమేసింది. లోనికి తొంగి చూచాను.

'ఎవరు అక్కడ?' లోనుండి నన్ను చూచి ఎవరో వేసిన ప్రశ్న.

నేనొక్కసారి ఉలిక్కిపడ్డాను.

'ఎవరా గుమ్మం దగ్గర?' మళ్ళీ ప్రశ్న. ఈసారి తమాయించుకొని 'నేనే' నన్నాను అవ్యక్తంగా.

'అంటే...' లోపలినుండి మళ్ళీ ప్రశ్న.

ఓ రెండడుగులు ముందుకు వేసి అన్నాను. 'బాటసారి...హైదరాబాదు పోతూ...'

ఆలయ ప్రాంగణంలో ఓ మానవాకారం కదిలినట్లనిపించింది. అతడు తలెత్తి చూచినట్లున్నాడు. ఓసారి పొడి దగ్గు దగ్గి, 'ఆ దూరాన కారు మీదేనా బాబూ' అన్నాడు. ఈ మాటలో ఇందాకటి ప్రశ్నార్థకాల్లో ఉన్న వాడి, వేడి లేదు. చాలా సౌమ్యంగా ఉంది.

'ఆ ఆ మాదే కారు. కర్నూలునుండి బయలుదేరి వస్తున్నాము.' అన్నాను కొంచెం ధైర్యంతో రెండడుగులు వేసి. ఇతడెవరో బిచ్చగాడో, గంజాయిగాడో అయివుంటాడు. లేకుంటే ఈ పాతబడ్డ గుళ్ళో ఈ వేళ ఎవరు కూర్చుని వుంటాడు?

అంతేనా? లేక ఒకవేళ ఏ దొంగవాడేనా? ఈ భావం మనస్సులోకి వచ్చేసరికి ఒళ్ళొకసారి ఝల్లుమన్నది. వేప చెట్టు గలగలమని శబ్దం చేస్తూ ఊగింది. అయినా, నాకేమి భయం? దూరంగా బలవంతుడైన సుబ్రహ్మణ్యం ఉన్నాడు కదా అని నాకు నేనే సమాధానం చెప్పుకున్నాను.

'కూర్చోండి బాబూ. బండి రిపేరు ఆలస్యమవుతుందేమో.' ఆ మాటల్లో అఘాయిత్యం లేదు. ఆత్మీయతా, ఆప్యాయతలు ఉన్నాయి. కేవలం ఆదరణే కాదు స్వచ్ఛత కూడా వుంది. సంస్కారం కూడా వుట్టి పడుతున్నది.

'ఇదేం గుడి?' నిలబడే ప్రశ్నించాను.

'హనుమాన్ల మందిరం బాబూ, చాలా సుప్రసిద్ధమైన గుడి. మహాత్యం గల దేవుడు.'

హనుమంతుడి పేరు వినేసరికి నాకు కొండంత ధైర్యం వచ్చింది. ఆంజనేయుడి చుట్టు పక్కల కొన్ని మైళ్ళ దూరంలో దయ్యాలూ, భూతాలూ ఉండటానికి వీలు లేదు. దొంగలూ, తాగుబోతులూ చరించే అవకాశం లేదు.

'దాహమైతే ఆ నీళ్ళు పుచ్చుకోండి బాబూ, చాలా బాగుంటాయి' చూచాను. బావి, చేదా వున్నాయి. జోళ్ళని విప్పి, ఓ చేద నీళ్ళు తోడుకొని కాళ్ళూ చేతులూ కడుక్కొని, కాసిని తాగాను. నిజంగానే నీళ్ళు చాలా రుచిగా వున్నాయి. ఎంత బాగున్నాయంటే గండిపేట నీళ్ళు కూడా దానిముందు ఆగలేవు. చేతి గుడ్డతో అరచేతులు అద్దుకుంటూ అక్కడొక అరుగుంటే దానిపై కూర్చున్నాను. నాకు కొన్ని గజాల దూరంలో బిచ్చగాడు క్రింద కూర్చున్నాడు. నిశ్శబ్దమైన ప్రకృతి. 'మీ పేరేం బాబూ?' బిచ్చగాని ప్రశ్న.

ఓనవ్వు నవ్వాను. ఆ నవ్వులో ఆత్మవిశ్వాసమూ, గర్వమూ రెండూ కలిసి ఉన్నాయి. పేరు చెప్పడానికి సూచిస్తున్న అయిష్టతా ఉన్నాయి. నిజమే. నా పేరు ఇందుశేఖర్ అని చెపితే ఇంకేమైనా ఉందా? ఈ బిచ్చగాడు పరుగెత్తుకుంటూ బీచుపల్లి గ్రామంలోకి పోయి ఇందుశేఖర్ వచ్చాడని కేక వేస్తే చాలదా? జనం ఈగల్లా మూగుతారు. ఇక ఈ రాత్రికి ప్రయాణం ఉండదు. అందుకనే ముక్తసరిగా అన్నాను, మల్లయ్య అని. అయితే నేను అబద్ధం మాత్రం ఆడలేదు; దేవున సన్నిధిలో. నా చిన్నప్పుడు నన్ను మల్లయ్య అంటూ ఉండేవారు. నాకు అంతర్జాతీయ గాయకునిగా పేరు ప్రఖ్యాతలు రాబోయే తరుణంలో నేనే ఇందుశేఖర్ అని పేరు మార్చుకున్నాను. ఆ తరవాతనే ప్రపంచ పర్యటనలూ, లక్షలకు లక్షల నిధులూ, సన్మానాలూ, బిరుదు ప్రధానాలూ జరిగాయి.

'ఎందాకా పోతున్నారు మల్లయ్యగారూ?'

'హైదరాబాదుకు' నిజమే చెప్పాను.

'ఏం చేస్తుంటారూ బాబూ అక్కడ?'

'ఏదో చిన్న వ్యాపారం' సగం నిజమూ, సగం అబద్ధమూ. సంగీతం వ్యాపారమవుతుందా? ఏమో మరి. డబ్బూ సంపాదిస్తున్నా కాబట్టి వ్యాపారమే. అయితే, చిన్న వ్యాపారమేమిటి లక్షల మీద టర్నోవర్ సాగుతుంటే...అయినా, నా దృష్టిలో అది చిన్నదే. ఎంతచేస్తే అది పెద్దదవుతుంది? కోట్లా డాలర్లా?

'నీ పేరు?' ఎదురు ప్రశ్న వేశాను.

'నారదుడు బాబూ.'

నవ్వొచ్చింది. వీడి సన్నాసి వేషానికి తగ్గట్టే ఉంది పేరుకూడా. చిన్నప్పుడు ఏ భైరవుడో అయి వుంటుంది. బిచ్చగాడైనాక నారదుడై వుంటాడు.

'ఏం చేస్తుంటావు తాతా?'

'ఏముంది బాబూ. ఈగుళ్ళో కూర్చుంటాను. ఇక్కడా రాత్రిళ్ళు పడుకుంటాను. పగలు ఎప్పుడైనా బీచుపల్లిలో ఓ ముద్ద పెడితే తింటాను.

లేకుంటే లేదు.' ఇలాంటి సోమరిపోతుల వల్లే దేశం దరిద్ర స్థితిలోకి వచ్చింది. జపాన్ ఇంత అగ్రమైందంటే ఎందువల్ల? సోమరితనమంటే వాళ్ళకసహ్యం. ఇదే మరి కొన్ని దేశాల్లో అయితే, బిచ్చగాళ్ళని కాల్చి పారేస్తారు. కానీ, ఇది ఇండియా, దటీజ్ భారత్ కదా...అడుగు కొక నారదుడు, అంగుళాని కొక తుంబురుడు. 'ఏదైనా పని చేసుకోరాదా తాతా.' కొంచెం కోపం మిళాయించి గాంభీర్యం మాత్రం కోల్పోకుండా అన్నాను.

'ఏం చేయను బాబూ పని. చేసినవన్నీ చేశాను. ఇంకేం చేయను? ఈ పాపిష్టి పొట్టకు ఏవో గుప్పెడు మెతుకులు రాక పోతాయా ఇక?' ముష్టి బతుకుకొక వేదాంతం కూడానూ.

'మల్లయ్యగారూ, మీరు నమ్ముతారో లేదో కానీ, నాకు ఢిల్లీలో సన్మానం జరిగినప్పుడు రామలీలా మైదానంలో బహిరంగ సభ జరిగింది. దానికి రెండు లక్షల జనం వచ్చారు. నాకే వచ్చారు. మళ్ళీ దేశపు ప్రధానికే వచ్చారు.' ఉలిక్కి పడ్డాను. ఇప్పటి వరకు యధాలాపంగా వింటున్న వాణ్ణి ఒక్కసారి ఆశ్చర్యంతో చెవులు నిక్కబొడుచుకుని, గుడ్లు మిటకరించుకొని చూస్తున్నాను. ఈ నారదుడు బిచ్చగాడేనా? లేక పిచ్చివాడు కూడానా?

'మద్రాసులో మెరీనా బీచ్‌లో సన్మానం, హాంగ్‌కాంగ్‌లో ఆ దేశ ప్రధానితో ఫొటో, అమెరికాలో రేడియోలో, టెలివిజన్‌లో ప్రదర్శనలు, మల్లయ్యగారూ, మీరు నమ్ముతారో లేదా కానీ, ఓహ్ ఆ జీవితమేం జీవితం. రాజా జీవితం. నేను నడుస్తోంటే బంగారు తివాసీలు పరిచేవారు. గులాబీ దండలూ, గులాబీలవంటి పిల్లలూ నా ఒక్క చూపుకై తమ సర్వస్వం సమర్పించుకొనే వారు. ఆటోగ్రాఫు పుస్తకాలు పట్టుకుని నగరాలకు నగరాలన్నీ నా కారు చుట్టుముట్టేవి.' ఆశ్చర్యంతోనూ, భయంతోనూ స్తంభించి పోయాను. ఇతను చెప్పేది నిజమేనా? అయితే ఇతనెవరు? ఇతను చెప్పేది అబద్ధమా? అయితే, నేను పిచ్చివాడితో మాట్లాడుతున్నానా?

'బాబూ, మీకు విసుగు కలిగిస్తున్నాను.'

'లేదు తాతా. నీవు చెప్పేది వింతగా ఉంది, పూర్తిగా వినాలని కోరికగా ఉంది.'

